VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

702906

సంపుటి 18 సంచిక 258] విజయవాడ 23—12—1968 సోమవారం [4 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర"
చందా వివరాలు

	దినపత్రిక 12 పైసలు ఏజంటుద్వారా	ఆదివారం సంచిక 15 పైసలు పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44-00	రు 68-00
6 నెలలకు	రు. 22-00	రు. 29-00
3 నెలలకు	రు. 11-25	రు. 14-50
నెలకు	రు. 3-75	రు. 5-00

కలకత్తా కలప అడితీలో ఘోర అగ్నిప్రమాదం

కలకత్తా. డిసెంబరు 22

ఈ రోజు ఉదయం ఉలదంగాలో కలప అడితీలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. మంటలను ఆర్పడానికి 8 అగ్నిమాపక దళాలు 10 గంటలు పట్టింది. నష్టం 6 లక్షల రూపాయలకు పుండవచ్చునని తెలుస్తున్నది.

చంద్రుని వైపుకు 'అపోలో-8' చోదకుల శీఘ్ర పురోగమనం

సంకేతాలు స్పష్టంగా వున్నట్లు ప్రయోగ కేంద్రం ప్రకటన

శుక్రవారం నాటికి అంతరిక్ష నౌక భువికి రాక

కేప్ కెన్నెడీ. డిసెంబరు 22

చంద్ర మండల కక్ష్యలో పరిభ్రమణ కొరకు ప్రథమంగా ముగ్గురు వ్యోమ గాములతో అమెరికా నిన్న ప్రయోగించిన అంతరిక్ష నౌక అపోలో-8 చంద్రుని వైపుకు అతి వేగంగా పురోగమిస్తున్నది. సంకేతాలన్నీ స్పష్టంగా వున్నట్లు ప్రయోగ కేంద్రం తెలిపింది.

అపోలో భూమికక్ష్యలో పరిభ్రమించిన తదుపరి భూమి ఆకర్షణ శక్తినుండి తప్పించుకోనేందుకు గంటకు 40 వేల కిలో మీటర్ల వేగాన్ని పుంజుకొని ముందుకు సాగుతున్నది. చంద్రమండల ఆకర్షణ శక్తివల్ల తిరిగి అపోలో వేగం తగ్గించుకోవలసి వుంటుంది.

అంతరిక్ష నౌక పురోగమిస్తుండగానే యంత్రంలో వచ్చిన లోపాన్ని చోదకులు పరిష్కరించడం అంతరిక్ష ప్రయోగాలలో ప్రముఖమైన విషయం.

క్రిస్మస్ పండుగకు ముందురోజు అనగా 24వ తేదీ రాత్రి యంత్రం 3-28 గంటలకు అపోలో చంద్రుని కక్ష్యలో ప్రవేశిస్తోంది. చంద్రుని చుట్టూ 10 ప్రదక్షిణలు పరిభ్రమించడానికి ఒక రోజు పడుతుంది. 10 ప్రదక్షిణలు పూర్తిచేసుకొని 25 వ తేదీ 11.40 గంటలనుండి తిరిగి భూమివైపు ప్రయాణాన్ని ప్రారంభిస్తుంది.

డిసెంబరు 27. శుక్రవారం అపోలో 8 పసిఫిక్ సముద్రంలో దిగవలసి వుంది.

మూడవ అంచె రాకెట్ ప్రయోగించిన తదుపరి ఆ రాకెట్ భాగంలో అంతరిక్ష నౌక విడివడవలసి వచ్చినప్పుడు నౌక గమనంలో వచ్చిన పొరపాటును చోదకులు జయప్రదంగా సరిదిద్దగల్గారు. ఇటువంటి దిద్దుబాట్లు జరుపవలసిన అవసరం ఉండగలదని ముందే అందుకు తగు సన్నాహం సంసిద్ధం చేశారు.

అంతరిక్ష నౌక గమనాన్ని సరిదిద్దడంలో నౌకలోని యంత్రాలు ఏ విధంగా పనిచేస్తున్నదీ పరిశీలించడానికిగూడా చోదకులకు వీలైంది

రాకెట్ ఇంజన్‌ను మూడు సెకండ్లపాటు పని చేయించి అది సరియైన స్థితిలోనే ఉండి పనిచేస్తున్నదని నమ్మకం పొందారు.

సోవియట్ వాఖ్య

అపోలో-8 ప్రయోగం సంక్లిష్టమైనదని సోవియట్ రక్షణ మంత్రిత్వశాఖ తెలిపుతేనేటి ఉదయం "రెడ్ స్టార్" పేర్కొన్నది.

బ్రిటన్ వ్యాఖ్యానం

న్యూయార్క్. డిసెంబరు 21

బ్రిటన్‌లోని జోడ్రెల్ బ్యాంక్ అంతరిక్ష పరిశోధనలకు అధిపతి అయిన సర్ బెర్నార్డ్ లొవెల్ చంద్రమండల యాత్రలో అమెరికా ప్రథమస్థానం ఆక్రమించటం యిప్పుడింక తథ్యమన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.

అయితే కాలక్రమంలో సౌరమండల పరిశోధనలో సోవియట్ యూనియన్ విజయం సాధించవచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు.

అమెరికా కొలంబియా వార్తా ప్రసార కేంద్రానికిచ్చిన యింటర్వ్యూలో సర్ లొవెల్ అంతరిక్ష పరిశోధన కార్యక్రమాన్ని రివ్యూలు అంచెలవారీ పద్ధతిగా సందేహం పరిగణించినట్టొస్తారని, అటువంటి ఏదైనా మొదటి మైలు రాయిని చేరుకున్న దేశమే తుది విజయాన్ని సాధిస్తుందని చెప్పలేమని అన్నారు.

7 వారాల్లో రెండవ బిడ్డ!

స్టాక్‌హోం. డిసెంబరు 21

స్వీడిష్ వనిత శ్రీమతి షేఖర్ బ్రిట్ పీటర్‌సన్ 7 వారాలలో రెండవ బిడ్డను ప్రసవించింది

ఈమె వయస్సు 26 సంవత్సరాలు. నవంబర్ 1 న 970 గ్రాముల బరువు గల ఒక బిడ్డను ప్రసవించింది.

అయితే తిరిగినిన్న 2510 గ్రాములు బరువుగల మరో బిడ్డను ప్రసవించింది. తల్లి. బిడ్డ కుశలంగా వున్నారు. వీరిద్దరూ కవలలు

మూత్రపిండమార్పిడి రోగి మృతి

వారణాసి. డిసెంబరు 22

భారత దేశంలో ప్రథమంగా మూత్రపిండాల మార్పిడి పొంది కోలుకుంటున్న పి. ఎ. సి. జవాన్ మధుసూదన్ గుండె ఆగిపోయిన కారణంగా గత రాత్రి ఇక్కడ మృతి చెందారు

18 రోజుల క్రితంశస్త్ర చికిత్స చేసి ఆయనకు మూత్రపిండాల మార్పిడి చేయబడింది.

నడుస్తావా? గెంటమంటావా?

కేంద్రం కేరళపై చర్య తీసుకుంటుంది—మురార్జీ ఉవాచ.
లేకపోతే చర్య తీసుకునేటట్టు మురార్జీ చేస్తారన్నమాట!

—By agreement With Sankar's Weekly

సాగర్ ప్రాజెక్టు క్రింద మరో 2 లక్షల ఎకరాల సాగు

1969 జులై మాసం నుండి నీరు విడుదల

హైద్రాబాద్. డిసెంబరు 22

నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు క్రింద 1969 జులై నుండి అదనంగా మరో రెండు లక్షల ఎకరాలకు నీరు లభ్యం కానున్నదని రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి చెప్పారు. కుడికాల్వ క్రింద లక్ష ఎకరాలు, ఎడమ కాల్వ క్రింద లక్ష ఎకరాలు అదనంగా సాగులోకి వస్తాయి.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికిఅవసరమైన నిధులను అందజేయటలో ఇక ఏమాత్రం జాప్యంచేయరాదని చెప్పారు. ఈ ఏడాదిలో సాగర్‌ప్రాజెక్టుపై రు. 14 కోట్లు ఖర్చుచేయాలని రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిందని మంత్రి చెప్పారు. దీనిలో రు 5.5 కోట్లు కేంద్రం నుండి రుణరూపంలోఅందుతుంది. ఇప్పటికే రు 2 కోట్లను అందజేసింది.

సాగర్ ప్రాజెక్టు క్రింద ఈ సంవత్సరం రెండవ పంటకు 7.7 లక్షల ఎకరాలకు నీరు విడుదల చేయబడింది. 1969 ఏప్రిల్ 15 వరకు ఈ సరఫరా కొనసాగుతుంది.

క్రిస్మస్ పండుగ కానుకగా వేతనంపై కానుకగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది.

కాస్మోస్ ప్రయోగం

సోవియట్ యూనియన్‌చే

మాస్కో. డిసెంబరు 21

గత రాత్రి ప్రయోగింపబడిన చోదకుడు లేని సోవియట్ స్పుత్నిక్ కాస్మోస్-261 నేటి ఉదయం నుండి భూమి చుట్టూ పరిభ్రమిస్తోంది.

ఈ స్పుత్నిక్‌ను బల్గేరియా, హంగేరీ, తూర్పు జర్మనీ, పోలండు దేశాల శాస్త్రజ్ఞులు సాంకేతికుల సహకారంతో సోవియట్ యూనియన్ ప్రయోగించింది.

వాతావరణంలోని పై పొరలను, అరోరా బొరియాలిస్‌నూ స్పుత్నిక్ పరిశీలిస్తోందనీ, సూర్యునికి సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తోందనీ సోవియట్ కార వార్తా సంస్థ టాస్ తెలియజేస్తోంది.

గ్రోమికో - నాజర్ సంభాషణలు

కైరో, డిసెంబరు 22

సోవియట్ యూనియన్ విదేశాంగమంత్రి అండ్రిగ్రోమికో నేడు ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు అబ్దుల్ గమాల్ నాజర్‌ను కలుసుకొని చర్చలు జరిపారు.

వల్నిమానియా వివాద ప్రతిష్టంభన పరిష్కారానికి సోవియట్ చేస్తున్న నూతన ప్రయత్నం గురించి వారు చర్చలు జరిపినట్లు విశ్వసించబడుతున్నది.

గ్రోమికో, మహమ్మద్ రియాద్‌ల మధ్య గతరాత్రి సుదీర్ఘ చర్చలు జరిగిన తదుపరి నేటి చర్చలు నాజర్ గృహంలో జరిగాయి.

అమెరికా బాంబు దాడుల వల్ల ఫలితం వూజ్యం

ఉ. వియత్నాం మంత్రి ప్రకటన

హాంగ్‌కాంగ్. డిసెంబరు 22

ఉత్తర వియత్నాంపై అమెరికా బాంబుల దాడి తమదేశ ఆర్థిక వ్యవస్థనుగాని లేదా సైనిక సంపత్తినుగాని ఒంటిపాన పరచలేదని ఉత్తర వియత్నాం రక్షణమంత్రి జనరల్ లో ఎన్‌గుయెన్ దియాన్ చెప్పారు.

సైనిక దినోత్సవ సందర్భంగా ఆయన గతరాత్రి హనోయ్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ తమ లక్ష్యాలు సాధించబడేంత వరకు వియత్నాం కమ్యూనిస్టులు పోరాడుతారని చెప్పారని ఉత్తర వియత్నాం వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

దూర్తాక్రమణదారు ఎంత పెద్దవాడైనప్పటికీ, దూర్తాక్రమణదారు గురి అవుతున్న దేశం అయినాడు చేబట్టి, పోరాడాలనే కృతనిశ్చయంతోవుంటే దూర్తాక్రమణదారేమి చేయగలరని వియత్నాం యుద్ధం స్పష్టంచేసిందని రక్షణమంత్రి చెప్పారు.

ప్రీమియం బాండ్‌ల తిరిగి చెల్లింపులు

న్యూఢిల్లీ. డిసెంబరు 22

ప్రీమియం ప్రైజ్‌బాండ్‌లను (1964) తిరిగి చెల్లించడం 1969 జనవరి నుండి ప్రారంభమౌతుంది.

బాండ్‌లను కలిగివున్న వారు ఇష్టపడినట్లయితే వారికి చెల్లించవలసిన మొత్తం వారికి అందుబాటులోని తపాలా కార్యాలయాలలో సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్‌లకు వారి పేర జమచేయబడుతుందని నేడిక్కడ ఒక అధికార ప్రకటనలో తెలియజేయబడింది

అలా ఇష్టపడిన వారికి రిజర్వుబ్యాంకు కార్యాలయాలు, స్టేట్‌బ్యాంక్ కార్యాలయాలు ప్రభుత్వ ఖజానా పనులను నిర్వహించే వాటి అనుబంధ బ్యాంకులలోను, తపాలా కార్యాలయాలలోను, ట్రెజరీలు, సబ్ ట్రెజరీలలోను కొత్తగా రూపంలో చెల్లింపు జరుగుతుంది.

5 రూపాయల బాండు తిరిగి చెల్లింపు విలువ బదు రూపాయలు ఏడవ పైసలు, ప్రతి రు. 100 బాండు చెల్లింపు విలువ రు. 110 వుంటుంది.

వనస్పతిధరలతగ్గింపు

న్యూఢిల్లీ. డిసెంబరు 22

వనస్పతి ధర ఉత్తర మండలంలో కిలోగ్రాము 1 కి 21 పైసలు, దక్షిణ, తూర్పు మండలాలలో కిలో 1 కి 20 పైసలు, పశ్చిమ మండలంలో కిలో 1 కి 18 పైసలు చొప్పునుండి తగ్గించబడుతుంది.

ప్రభుత్వం ఎంపిక్కయిందిన ధరల సమీక్షించి పిదప మండలాలలో ఏకీకృత అమ్మే వనస్పతి ధర స్థాయిలన్నిటిని మించిపోయింది ఈ విధంగా వుంటుంది.

ఉత్తర మండలం - రు. 4.14, దక్షిణ మండలం రు. 4.02 తూర్పు మండలంలో 17 పైసలు మండలంలో 4.12 పైసలు.

దేశవ్యాప్తంగా టీచర్ల నిరసనవారం

అఖిలభారత ఉపాధ్యాయ సమాఖ్య పిలుపు

హైద్రాబాద్. డిసెంబరు 21

కొఠారీ కమిషన్ సిఫార్సుల మేరకు వేతన స్కేళ్ళను అమలు జరపనందుకు నిరసనగా 1969 జనవరి 7 నుండి కోర్కెలవారం జరపవలసిందిగా అఖిలభారత ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ విజ్ఞప్తి చేసింది.

ఉపాధ్యాయుల కోర్కెలపట్ల ప్రధాన కేంద్ర విద్యామంత్రి ప్రదర్శిస్తున్న నామమాత్రపు సానుభూతిని ఫెడరేషన్ సహించలేదని ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. జగన్నాథరావు నేడిక్కడ జారీచేసిన ఒక పత్రికా ప్రకటనలో స్పష్టంచేశారు.

ప్రాథమికోపాధ్యాయుల వేతనాల హెచ్చింపుపట్ల కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అనాసక్తి ప్రదర్శించడం పోగా, ఉపాధ్యాయులపై అదనపు భారం మోపడానికి తహతహలాడుతున్నాయని కూడా తెలిపారు, ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం కోర్కెలవారం జరపాలని నిర్ణయించామనీ, అందునిమిత్తం ఒక కార్యావరణ సంఘాన్ని కూడా ఏర్పాటు చెయ్యడం జరిగిందనీ ఆ పత్రికా ప్రకటనలో తెలిపారు

రాష్ట్రపతివద్దకు రాయబారం

ఉత్తరప్రదేశ్‌లో సమ్మె జరుపుతున్న ఉపాధ్యాయుల డిమాండ్లను అమలు జరపవలసిందిగా కేంద్రానికి ఆదేశం యివ్వవలసిందిగా యస్. యస్. పి. నాయకులు నేడు రాష్ట్రపతి వద్దకు రాయబారంపెట్టి విజ్ఞప్తి చేశారు.

రాయబార వర్గం చెప్పిన విషయాలను రాష్ట్రపతి 25 నిమిషాలపాటు విన్నారు.

రాయబార వర్గంలో శ్రీయుతులు రామనారాయణ్ (యం. పి.), అర్జుననిసింగ్ సజోరియా (యం పి.), దేవ్‌ప్రసాద్‌మిశ్రా(ఎం.ఎల్.సి) హరిరాజ్‌సింగ్ (ఎం. ఎల్. సి.) అర్.ఎన్. రాయ్ (ఉత్తరప్రదేశ్ సెకండరీ ఉపాధ్యాయులసంఘ అధ్యక్షులు) పాల్గొన్నారు. సమ్మె సందర్భంగా అరెస్టు చెయ్యబడిన ఉపాధ్యాయులను రాష్ట్రపతి కలుగజేసుకొని విడిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

స్వాతంత్ర్య యోధుని మరణం

చండీఘర్ డిసెంబరు 22

పిపోర్‌పూర్ జిల్లాకు చెందిన వృద్ధ స్వాతంత్ర్య యోధుడు బాబూరామ్‌సింగ్ మైనా సోమవారంనాడు తమ స్వగ్రామం బాంబిహాలో కన్నుమూశారు. ఆయన వయస్సు 91 సంవత్సరాలు.

ఆయన గత ఆదివారం చనిపోయినట్లు ఎన్నిక్కడికి అందిన సమాచారం తెలియజేస్తున్నది.

అలీనదేశాల శిఖరాగ్ర సభకు సంప్రతింపులు

పనాజీ డిసెంబరు 22

తిరిగి తటస్థ దేశాల శిఖరాగ్రసభ జరిపే విషయమై సంప్రతింపులు సాగుతున్నాయని. 1961 ప్రారంభంలో అడిస్ అబాబాలో సన్నాహక సమావేశం జరుగుతుందని భావిస్తున్నామని యుగోస్లావియా రాయబారి డా॥ స్లోబోడాన్ వాలిచ్ గత రాత్రి యిక్కడ పత్రికా గోష్ఠిలో తెలిపారు.

శిఖరాగ్రసభ ఎప్పుడు, ఎక్కడ జరిగేది, ఆ సభ ఎజండా విషయమై అడిస్ అబాబా సమావేశంలో నిర్ణయాలు జరుగుతాయని ఆయన అన్నారు.

అలీన విధాన ఎటిష్టకరు భారత్ - యుగోస్లావియాలు సన్నిహిత సహకారంతో పని చేస్తున్నాయనీ చెప్పారు.

రారేవాలాకు అకాలీదళ్ అహ్వానం

అమృతసర్. డిసెంబరు 21

శిరోమణి అకాలీదళ్ అధ్యక్షుడు హరిచంద్ ఎలేసింగ్, శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ అధ్యక్షుడు శ్రీ జవన్‌సింగ్ నేడు శ్రీయుతులు గ్యాన్ సింగ్ రారేవాలా, బల్‌దేవ్ సింగ్‌లు కాంగ్రెస్‌కు రాజీనామా కొట్టి, అకాలీదళ్‌లో చేరిపోవడం ఎల్లప్పుడూ స్వాగతార్హమైనదని వ్యక్తం చేశారు.

అఖిలభారత హోమియోపతి మహాసభ

హైద్రాబాద్‌లో ప్రారంభం

హైదరాబాద్. డిసెంబరు 22

17 వ అఖిల భారత హోమియోపతి మహాసభ నేడిక్కడ ప్రారంభమైంది.

అలోపతి, హోమియోపతి వైద్య కళాశాలలు తమ బోధన పద్ధతిని మార్చు చేసుకొని, వైద్యవిద్యా బోధనలో సమైక్య దృక్పథాన్ని అనుసరించాలని మహాసభకు అధ్యక్షతవహిస్తూ డాక్టర్ జాగర్‌కిషోర్ చెప్పారు.

వైద్యశాస్త్రం దాగా అభివృద్ధి చెందినప్పటికీ, అతిశక్తివంతమైన మందులు దుష్ప్రభావాలు వలితంగా మానవ శరీరం కలుషిత మౌతున్నదని ఆయన అన్నారు.

ఇందుకు తార్కాణంగా అవయవ లోపాలతో జనించే శిశువులను పేర్కొన వచ్చునన్నారు. వైద్యులు కేవలం సాంకేతిక శాస్త్రజ్ఞులు వలెగాక మన సత్వ పరిశీలనలో పని చేయాలని ఆయన చెప్పారు.

వైద్య విద్యాబోధనలోని నియమాలను సవరించాలని కళాశాలలో హోమియో వైద్య పద్ధతులను కూడా బోధించాలని, అస్పత్రులలో హోమియో చికిత్సా విధానాలను కూడా అనుసరించాలని డాక్టర్ కిషోర్ కోరారు.

ఎలక్ట్రానిక్ టెలిఫోన్ ఎక్స్ఛేంజీలు

టెలి కమ్యూనికేషన్స్ పరిశోధనా శాఖచే రూపకల్పన

న్యూఢిల్లీ. డిసెంబరు 22

తంతి - తపాలాశాఖకు చెందిన టెలికమ్యూనికేషన్‌ల పరిశోధనా కేంద్రం, ఎలక్ట్రానిక్ టెలిఫోన్ ఎక్స్ఛేంజీల కొరకు రూపకల్పనలు చేస్తున్నట్లు తెలియవచ్చింది.

ఎలక్ట్రానిక్ ఎక్స్ఛేంజీలు అమెరికాలో వెలికొస్తున్నవి. వాటి స్థానంలో ఎలక్ట్రానిక్ పరికరాలను, సమీకరణలను, అప్లికేషన్ సర్కిట్లను భారత ప్రభుత్వం కేంద్ర పరిశ్రమల బాటితాలో చేర్చింది. టెలి కమ్యూనికేషన్ సామగ్రి, టైప్‌రైటర్ టెలిఫోన్ ట్రాన్స్‌మిషన్, రాడార్ సామగ్రిని ఉత్పత్తికి ప్రాధాన్యతగల పరిశ్రమల జాబితాలో చేర్చింది.

1974-75 నాటికి డైరెక్టు ఎక్స్ఛేంజి మార్గాల విస్తరణ

1974 75 నాటికి టెలిఫోన్స్ డైరెక్టు ఎక్స్ఛేంజి మార్గాలను 38½ లక్షలు ఆధునికీకరణ చేయడం అంటూ వేయబడ్డాయని తంతి తపాలా శాఖ వర్గాలనుండి తెలియవచ్చింది.

ఈ సంఖ్య 1979-80 నాటికి 82 లక్షలు చేరవచ్చు. ప్రస్తుతం సంవత్సరం అంచనావేసిన రీతిగా ఆర్థికాభివృద్ధి రేటు (6 శాతం)లో అధిక పెరుగుదల సాధించగలిగితే ఆ మార్గాల సంఖ్య ఒక కోటి వరకు పెరగవచ్చు

ఈ మార్గాలకు ఏర్పడే డిమాండ్‌ను ఎదుర్కొనడానికి సాలీనా 1.5 లక్షల డైరెక్టు ఎక్స్ఛేంజి మార్గాలను అభివృద్ధి చేయడాన్ని

(మిగతా 2 వ పేజీలో)

1966-67లో 5,062 రైలు ప్రమాదాలు

రైల్వే భద్రతా కమిషనర్ నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ. డిసెంబరు 22

భారత రైల్వేలలో 1966-67 లో ప్యాసింజరు రైళ్ళకు సంబంధించిన ప్రమాదాల సంఖ్య 5,062. అంతకు క్రితం సంవత్సరం 5117 ప్రమాదాలు జరిగాయి. రైల్వే భద్రతా కమిషనర్ వార్షిక నివేదికలో ఈ సమాచారం తెలియచేయబడింది.

మానవ సంబంధమైన వైఫల్యాలే ఇందుకు ప్రధాన కారణమని ఆ నివేదిక పేర్కొన్నది.

2,063 ప్రమాదాల ప్రాథమిక కారణాల వివరాలు చూస్తే వీటిలో 1265 ప్రమాదాలు మానవ సంబంధమైన వైఫల్యాలవలనే జరిగాయి. 540 ప్రమాదాలు సాంకేతిక లోపాలవలన, మిగతా 258 ప్రమాదాలు ఇతర కారణాల వలన జరిగాయి.

1966-67 లో 23 ప్రమాదాలపై చట్టబద్ధ దర్యాప్తు జరుపబడింది. అంతకు క్రితం ఏడాది 15 కేసులుగురించే ఈవిధమైనదర్యాప్తు జరిపారు. ఆ 23 ప్రమాదాలలో 7 పట్టాలు తప్పడానికి సంబంధించినవి, మరో 7 ప్రమాదాలు రైళ్ళు ఢీకొనడానికి, మూడు ప్రమాదాలు లైను ప్రక్కనగల వాహనాలతో ఒకవైపు గుద్దుకొనడానికి. మూడు ప్రేలుడుకు సంబంధించినవి, రెండు ప్రమాదాలు అగ్ని ప్రమాదానికి, మరో కేసు రైలుమార్గానికి అడ్డంగా ప్రయాణీకులు పరిగెత్తడానికి సంబంధించినవి.

పట్టాలు తప్పిన 7 కేసులలో మూడు విధ్వంసక దర్యాప్తులవలన, మరొకటి అంతకు ముందు అదే లైనుపై చెల్లిన వ్యాగన్ పట్టాలుతప్పిన కారణంగా మార్గం దెబ్బతిన్నందున సంభవించింది. రైలు పట్టాల క్రింద బదులు సరిగా లేనందున మరో ప్రమాదం జరిగింది. మరో ప్రమాదానికిగల కారణం స్థిరపడలేదు.

రైళ్ల ఢీకొన్న 7 కేసులలో ఒకటి నిర్లక్ష్యంవలన గిబ్బంధరలను, అనుసరించి పంపిన సందేశాలను రైల్వే సిబ్బంది పాటించక పోవడంవలన జరిగింది. పట్టాలు తప్పిన వ్యాగన్ మార్గంపైననే పుర్రుగుడుగ మరో ప్రమాదం, రైళ్లు నిలిచివున్న మార్గంపైనే రైలు రాపడంవలన మరో రెండు ప్రమాదాలు జరిగాయి. 7 వ ప్రమాదం మోటారుతనడిపే వ్యక్తి ఆటోమాటిక్ సిగ్నల్‌ను పాటించకపోవడం ఏరి అవసరమైన జాగ్రత్త రీతులోనందున జరిగిందని దర్యాప్తులో తేలింది.

ప్రమాద సూచన సిగ్నల్‌ను దాటి తూ తెగ్రేసు హెచ్చరికను పాటించనందున మరో ఢీకొన్న ప్రమాదం జరిగింది. ట్రాలీ దెబ్బతిన్నందున మరో ప్రమాదం జరిగింది.

ప్రేలుడుకు సంబంధించిన మూడు కేసులు జరుగుతుంది.

ఐక్య సంఘటనలపై ప్రధాని ఆరోపణలు

అసన్‌సోల్ (బెంగాల్). డిసెంబరు 22

రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికల సందర్భంగా కొన్ని పార్టీల నినాదాలకు భ్రమసిపోవలదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ కాంగ్రెస్ ఎన్నికల సభలో మాట్లాడుతూ చెప్పారు.

పోలో గ్రౌండ్స్‌లో జరిగిన సభలో మాట్లాడుతూ "వివిధ వర్గాల ప్రజలమధ్య ఐక్యతను పరిరక్షించగలిగి, సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పరచ గలిగి, శాంతి భద్రతలను గౌరవిస్తూ, ప్రజాళికాబద్ధ అభివృద్ధికి కృషిచేసే "పార్టికి ఓటుచేయవలసిందిగా ఆమె ప్రజలనుకోరారు.

బెంగాల్ ఐక్యసంఘటన ప్రభుత్వ పాలనను నిందిస్తూ, ఐక్య సంఘటనలోని ప్రతి భాగస్వామి స్వల్పకాలమైన అధికారాన్ని తన పార్టీ విపరీతం చేసుకొనేందుకు ఉపయోగించుకున్నారని ఆరోపించారు.

ఐక్య సంఘటన కాలంలోని ఘెరావ్‌లు రాష్ట్రంలో పారిశ్రామిక పురోభివృద్ధి చేటు కలిగించాయని ఆరోపించినారు.

ఐక్య సంఘటన ప్రభుత్వాలకు కేంద్రం సకల సహాయాన్ని ఇచ్చిందని చెప్పుకున్నారు.

స్వల్పవిషయాలలో గూఢా సాంకేతిక పరిజ్ఞానం దిగుమతి

కేంద్రమంత్రి విమర్శ

బెంగుళూరు. డిసెంబరు 22

ఏయే రంగాలలో విదేశీ పరిజ్ఞానంమీద భారతదేశం ఆధారపడుతున్నదో తెలుసుకోవడానికి ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర రవాణా నౌకా నిర్మాణశాఖ మంత్రి శ్రీ వి. కె. ఆర్. వి. రావు నేడిక్కడ సూచించారు.

ఇంజనీర్ల ఇన్‌స్టిట్యూషన్ వద్ద సీరు. యూసారి మేనేజ్‌మెంటుపై మూడురోజుల పాటు జరిగే సదస్సును ప్రారంభిస్తూ యీ సూచన చేశారు.

రోడ్డు వంతెనల నిర్మాణం లాంటి స్వల్ప వ్యవహారాలలో గూఢా సాంకేతిక పరిజ్ఞానం అవసరం తెచ్చుకోవడం ఆందోళనకరమైన విషయం అని ఆయన అన్నారు.

నిర్దిష్ట ప్రత్యామ్నాయ పద్ధతులు సూచించకుండా సాంకేతిక పరిజ్ఞానం దిగుమతి చేసుకోవడాన్ని విమర్శించాలని తను దాటవేయడం లేదని. అయితే అతికంగా దాటివేయడం అనుచితమని అన్నారు.

బేకన్ ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం

బొంబాయి డిసెంబరు 21

దాదాపు లోకల్ పెద్దదైన బేకన్ ఫ్యాక్టరీకి నేడు ఉత్తర బొంబాయిలో మహారాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పి. కె. వ్యాంక్ ప్రారంభోత్సవం చేశారు.

ఈ ప్రాజెక్టు యు.కె.కు చెందినదిగా అయింది.

ఈ ప్రాజెక్టు 75 ఎకరాల స్థలంలోనిది. అందులో కొంత భాగంలో పందుల పెంపకం జరుగుతుంది.

యు.సి.లో పి.ఎస్.పి. అభ్యర్థుల జాబితా

న్యూఢిల్లీ. డిసెంబరు 21

ఉత్తరప్రదేశ్ మధ్యంతర ఎన్నికలలో పోటీ చేసేందుకు 21 మంది అభ్యర్థుల జాబితాను ప్రజా సోషలిస్టుపార్టీ నేడిక్కడ ప్రకటించింది

ఈ 21 మందిని కేంద్ర పార్లమెంటరీ బోర్డు గతరాత్రి యిక్కడ జరిగిన సమావేశంలో నిర్ణయించింది.

విశాలాంధ్ర

1968, డిశంబరు 23 సోమవారం

బెండపూడి హత్య కేసుపై హైకోర్టు తీర్పు

బెండపూడి హత్యకేసు ఆంధ్రదేశము యావత్తు దృష్టిని ఆకర్షించిన వాటిలో ఒకటి. తూర్పు గోదావరిజిల్లా సెషన్సు జడ్జి ముద్దాయిలకు విధించిన శిక్షలను త్రోసిపుచ్చుతూ తీర్పు చెప్పిన హైకోర్టు న్యాయమూర్తులు వెల్లడించిన అభిప్రాయాలు ప్రభుత్వానికి నేటికైనా కనువిప్పు కలిగించాలి.

దర్యాప్తుజరిపే అధికారుల అసమర్థతే కేసు పర్యావసానానికి కారణమైనదనీ, దర్యాప్తు చెయ్యడంలో జిల్లాలో పోలీసు ఉన్నతాధికారి ఒకరుగూడా ఈషణ్మాత్రం ఆసక్తి చూపలేదనీ వారిలో ఈ నిర్లక్ష్య వైఖరి తమకు అర్థము కావడంలేదనీ న్యాయమూర్తులు నిశితంగా విమర్శించారు.

ఇలాంటి కేసుల్లో సమర్థవంతమైన, శాస్త్రీయమైన తక్షణ దర్యాప్తుపై ఫలితం ఆధారపడి వుంటుందనీ, కానీ యీ కేసు విషయంలో అశాస్త్రీయత, అసమర్థత ప్రదర్శించారని కూడా అధిక్షేపించారు.

మృతదేహాన్నిగానీ సంఘటన జరిగిన స్థలాన్నిగానీ ఫోటో తీయించే ఏర్పాటు చెయ్యలేదనీ, కనీసము ఆ స్థలము స్కెచ్‌గానీ, శరీరమువున్న చోటుకు సంబంధించిన స్కెచ్‌గానీ తయారు చెయ్యలేదన్నీ విమర్శ చేశారు.

మరునాడు మధ్యాహ్నము 12 గంటలవరకు శవపంచాయతీ జరిపించకపోగా, శవము కుళ్ళిపోవడానికా అన్నట్లు సాయంకాలము 4 గంటలవరకు శవ పరీక్షకుగూడా పంపలేదట. ఇందువల్ల అమూల్యమైన సాక్ష్యము లభించకుండా పోయిందని న్యాయమూర్తులు అభిప్రాయ పడ్డారు.

రాష్ట్రములోని వివిధ ప్రాంతాలలో జరిగే దురంతాలను గురించి శాసనసభలోగానీ ఇతరత్రాగానీ ప్రభుత్వ దృష్టికి తీసుకవచ్చినపుడు ప్రభుత్వము తీసుకొనే వైఖరి చాలా శోచనీయమని చెప్పకతప్పదు.

తమ పరిపాలనలో ధర్మము నాలుగు పాదాలనడుస్తున్నట్లు పోలీసుల రిపోర్టుల ఆధారముతో బుకాయించడము, పోలీసు రిపోర్టులను గురించి అనుమానము యేమాత్రం వెలిబుచ్చినా వారిని వెనుక వేసుక రావడము పరిపాటి అయిపోయింది. అదివరకు ఏ అభిప్రాయ మున్నా ట్రజరీ బెంచ్ మీదకు చేరే సరికే హా సమర్థనాతమ భుజాస్కంధాల మీద పడ్డ ఒక పవిత్ర కర్తవ్యముగా మొదలెడతారు. లోకము కోడై కూస్తున్నా వాటిని ఖాతరు చేయని సందర్భాలున్నాయి.

బెండపూడి కేసు సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తులు పోలీసు శాఖను గురించి వెలిబుచ్చిన అభిప్రాయాలు ప్రభుత్వాన్ని ఇప్పటికైనా మత్తు నిద్రనుండి మేల్కొలప గలవా?

విశాఖపట్నం జిల్లా చోరీనేరానికి సంబంధించిన కేసు విషయంలో పోలీసు ఉద్యోగులు ముద్దాయిలకు నోటీసులు అందించడంలో చూపిన అలక్ష్యాన్ని నిన్నటిరోజే హైకోర్టున్యాయమూర్తి శ్రీ ఓబులురెడ్డి విచారకరమైన విషయంగా పేర్కొన్నారు.

పై చెప్పిన ఒక్కొక అంశము పోలీసుశాఖమీద ఒక్కొక తీవ్ర నేరారోపణగా పరిగణించి అవసరమైన చర్యలు తీసుకోగలిగితేనే మున్ముందుకైనా బాగుపడే అవకాశం వుంటుంది.

సందేహాస్పదమైన ఈ ప్రవర్తన డిపార్టుమెంటుకు క్రొత్త కాదు. పోలీసుశాఖ అవినీతికి పెట్టినపేరు. ప్రత్యేకముగా ఖూనీ కేసుల్లో ఇది మరింత ఉచ్ఛస్థాయిలో వుంటుందనే విషయము. లోకజ్ఞానమున్న ప్రతి ఒక్కరికీ తెలుసును.

పోలీసుశాఖ యిలాంటి ఘోరాలు జరుగకుండా తగిన జాగర్తలను ఇప్పటికైనా ప్రభుత్వము తీసుకోగలదా? లేక శాంతి భద్రతలకు బాధ్యత వహిస్తున్నామని చెప్పుకొనే వీరు యీ అలక్ష్యము, అవినీతికి లోనై అశాంతి ప్రబలేందుకు నేరాలు పెరిగేందుకు మార్గదర్శకులౌతారా?

రాష్ట్రముఖ్యమంత్రికి యీ శాఖమీద ఈగ వాలనివ్వకుండా ఆదుకోవడం ఒక అలవాటైపోయింది. న్యాయస్థానాల్లో న్యాయము జరగాలంటే పోలీసు దర్యాప్తులమీద చాలా భాగం ఆధారపడి వుండే విషయము న్యాయవాదిగా ముఖ్యమంత్రికి తెలుసు.

క్రైమ్ బ్రాంచ్ పేరుకు తగ్గ విధముగా నడుస్తుందా? ఇటీవల రాష్ట్రములో జరిగిన అనేక హత్యల దర్యాప్తు విషయమై ఏమి జరుగనున్నదో వేచి చూడవలసివుంటుంది.

పోలెండ్ విదేశాంగ మంత్రి అదంరపాకీ పదవీ విరమణ

వార్సా, డిసెంబరు 21

పోలెండ్ విదేశాంగ మంత్రి అదంరపాకీని ఆ పదవినుండి విమించ చేయడానికి పోలండు ప్రభుత్వం నిన్న నిర్ణయించింది. ఆయన స్థానంలో పోలెండ్ ప్రధాన ఆర్థిక ప్రణాళికా వేత్తగా వున్న స్టీఫన్ జెర్జీ చాస్కీ నియమింప బడతారు.

1958 నుండి రపాకీ పోలెండ్ విదేశాంగ మంత్రిగా పనిచేశారు. మధ్య యూరప్‌లో అణ్వస్త్రరహిత మండలం ఏర్పాటుచేయాలన్న రపాకీ పథకంతో ఆయన అంతర్జాతీయ ఖ్యాతిగడించారు

ఉప ప్రధాన మంత్రులు జెనన్ నోవాక్, ప్రొఫెసర్ వానిటీర్కాలు సైతం మంత్రి వర్గం నుండి విమదల చేయబడ్డారు.

రు. 18 వేల కోట్లతో పారిశ్రామిక వాణిజ్య మండలి ప్రణాళిక

న్యూఢిల్లీ, డిసెంబరు 22

చతుర్థ ప్రణాళిక (1969-74) కు రు 18,000 కోట్లతో భారత పారిశ్రామిక, వాణిజ్య మండలి ఒక ప్రణాళికను ప్రతిపాదించింది. ఈ ప్రణాళికవల్ల 5 శాతం అభివృద్ధి జరుగుతుందని కూడా తెలియజేసింది.

ఆర్థిక వ్యవస్థను ఐదేళ్లపాటు, నిర్ణీతమైన అభివృద్ధిరేటుకు నిర్ణయించడంద్వారా ఎక్కువగా అభివృద్ధి జరిగేందుకు వీలుగా చతుర్థ ప్రణాళిక లక్ష్యం వుండాలని మండలి చతుర్థ ప్రణాళికను ఎరిశీలించి ప్రచురించిన పుస్తకంలో తెలియచేసింది

కమ్యూనిజాన్ని అడ్డుగొట్టబోయి మట్టికరచిన హిట్లర్ కుట్ర

రీచ్‌స్టాగ్ దహనకాండ పేరుతో జార్జి డిమిట్రాఫ్‌పై లీప్జిగ్‌లో విచారణ

ఫాసిజానికి వ్యతిరేకంగా ఈ కేసుసందర్భంలో డిమిట్రాఫ్ సాగించిన మహోజ్వల పోరాటం 35 వ వార్షికోత్సవం

కమ్యూనిజం పురోగమనాన్ని అడ్డుకొట్టడానికి చరిత్రలో ఎందరెందరో ప్రయత్నించి కాలగర్భంలో కలిసిపోయారు. అటువంటివారిలో హిట్లరు అగ్రగణ్యుడని చెప్పివచ్చు. 1933 లో జర్మన్ పార్లమెంటు భవనం రీచ్‌స్టాగ్‌ను తామే తగులబెట్టి ఆ కేసును బల్గేరియా కమ్యూనిస్టు నాయకుడు, అంతర్జాతీయ కమ్యూనిస్టు ప్రముఖుడు అయిన జార్జి డిమిట్రాఫ్ మోపారు అతనిపై విచారణ పేరుతో అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాన్నే బోనులో నిలబెట్టడానికి హిట్లరు మూకలు ప్రయత్నించాయి. ఈ చారిత్రాత్మకమైన విచారణ 35 వ వార్షికోత్సవం సందర్భంలో ఈ ప్రత్యేక వ్యాసాన్ని ప్రచురించుతున్నాం.

చరిత్రలో జరిగే మహత్తరమైన మార్పులు సహజంగానే బృహత్తరమైన సంఘటనలతో కూడి వుంటాయి. ఈ మార్పులు సాంఘికాభివృద్ధిని ప్రజ్వలింపజేస్తుంటాయి. 20వ శతాబ్దం ప్రథమార్థభాగంలో జరిగిన లీప్‌జిగ్ విచారణ ఘటన చిరస్మరణీయమైన సంఘటనల్లో ఒకటి. జర్మనీలో హిట్లర్ ఫాసిస్టుమూకలు 1933 లో రీచ్‌స్టాగ్ (జర్మన్ పార్లమెంటు భవనం)ను వ్యయంగా తగులబెట్టి ఆ నేరాన్ని ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంపై దుష్టాలనిచూపారు.

జర్మన్ గుత్తపెట్టుబడిదారులు జర్మన్ కార్మిక వర్గాన్ని రక్తపు టేరుల్లో ముంచెత్తటానికి రూపొందించినదే ఫాసిజం. ఇది ప్రపంచ సామ్రాజ్యవాదం యొక్క సాయుధ హస్తంగా పనిచేసింది. జర్మన్ పెట్టుబడిదారీ విధానం రీచ్‌స్టాగ్‌కు నిప్పుంటించడంద్వారా రెండవ ప్రపంచ యుద్ధాన్ని రగుల్కొల్పి తద్వారా బదుకోట్ల ప్రజల్ని తన పొట్టన పెట్టుకొంది. రీచ్‌స్టాగ్ దహనకాండకు, లీప్‌జిగ్ విచారణకు కారణం జర్మన్ బూర్జువా సమాజంలోని సంక్షోభమే. ఈ సంఘటన సామ్రాజ్యవాదుల్లోని వైరుధ్యాలను కూడా తెలియపరుస్తోంది. పెట్టుబడిదారీ విధానంలోని సంక్షోభాలను గూర్చి, సామ్రాజ్యవాదుల్లోని వైరుధ్యాలను గూర్చి మార్క్స్, లెనిన్, విప్లవాత్మకమైన శ్రామికవర్గ పార్టీలు అంతకు పూర్వమే వివరించాయి. ఫాసిస్టు మూకలు రగుల్కొల్పిన అగ్ని జ్వాలలను ఆర్పటంలో శ్రామిక వర్గం గడించిన చారిత్రాత్మకమైన అనుభవం సోవియట్ యూనియన్, ప్రపంచవ్యాపితంగా వున్న శ్రామికవర్గ పార్టీల కార్యకలాపాల్లో ప్రతిబింబిస్తోంది.

రీచ్‌స్టాగ్ దహనకాండ నేరం ప్రధానంగా బల్గేరియా విప్లవవీరుడూ, ప్రపంచ కమ్యూనిస్టు నాయకుడయిన జార్జి డిమిట్రాఫ్‌పై మోపబడింది. లీప్‌జిగ్ విచారణ సందర్భంలో తాను నిలుచున్నచోటును మార్క్సిజం లెనినిజాన్ని పరిరక్షించే వేదికగా డిమిట్రాఫ్ మార్చివేశారు. ఆ విధంగా లీప్‌జిగ్ విచారణ సందర్భంలో ప్రపంచ శ్రామికవర్గం యొక్క సాహసోపేతమైన శక్తిని డిమిట్రోఫ్ వీరోచితంగా ప్రదర్శించగలిగారు. విచారణ సందర్భంలో డిమిట్రోఫ్ జర్మనీలోను, యూరప్ ఖండంలోను తలెత్తిన ఫాసిస్టు శక్తులను తీవ్రంగా ఎదుర్కొన్నారు. యుద్ధ దర్యాలను తీవ్రంగా ప్రతిఘటించారు.

ప్రపంచ వ్యాపితంగా సుసంఘటితంగా వున్న శ్రామికవర్గం. ఫాసిస్టువ్యతిరేక శక్తులు డిమిట్రోఫ్ వాదనను గట్టిగా బలపర్చాయి. దీనిద్వారా ప్రపంచ వ్యాపితంగావున్న అభ్యుదయ కాముకుల శక్తికూడా వెళ్ళడయింది. ఆ నాడు ప్రపంచం ఎదుర్కొంటున్న విత్కర పరిస్థితులను పరిష్కరించడానికి మార్క్సిజం, లెనినిజం రూపొందించిన కార్యక్రమాన్ని డిమిట్రాఫ్ లీప్‌జిగ్ విచారణ సందర్భంలో వెళ్ళడించడంవల్లనే చరిత్రలో ఎందరెందరో ప్రయత్నించి కాలగర్భంలో కలిసిపోయారు. అటువంటివారిలో హిట్లరు అగ్రగణ్యుడని చెప్పివచ్చు. 1933 లో జర్మన్ పార్లమెంటు భవనం రీచ్‌స్టాగ్‌ను తామే తగులబెట్టి ఆ కేసును బల్గేరియా కమ్యూనిస్టు నాయకుడు, అంతర్జాతీయ కమ్యూనిస్టు ప్రముఖుడు అయిన జార్జి డిమిట్రాఫ్ మోపారు అతనిపై విచారణ పేరుతో అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాన్నే బోనులో నిలబెట్టడానికి హిట్లరు మూకలు ప్రయత్నించాయి. ఈ చారిత్రాత్మకమైన విచారణ 35 వ వార్షికోత్సవం సందర్భంలో ఈ ప్రత్యేక వ్యాసాన్ని ప్రచురించుతున్నాం.

ఆయన చాదన అశేష ప్రజల ఆమోదాన్ని పొందింది. జెకోస్లోవేకియా జాతీయ నాయకులు జ్యూలియస్ ఫ్యూజిక్ డిమిట్రాఫ్ గుణగణాలను ఉగ్గడిస్తూ ఆయన పాత్ర "చరిత్రలో ఉత్కృష్టమైనపుట" అని అభిభాషించారు. లీప్‌జిగ్ విచారణ సందర్భంలో విశ్వకవి గోర్కీ డిమిట్రాఫ్‌కు ఒక టెలిగ్రామ్ పంపారు. ఆ టెలిగ్రామ్‌లో "శ్రామికవర్గ పోరాటవీరుడు" గా గోర్కీ డిమిట్రాఫ్‌ను పేర్కొన్నారు. శ్రామిక వర్గం యొక్క సాహసోపేతమైన దర్యాలకు ఫాసిస్టుమూకలు సంకెళ్ళను తగిలించడానికి ప్రయత్నించడం వల్లనే శ్రామికవర్గం అభ్యుదయ కాముకులైన ప్రజల సానుభూతిని పెద్దఎత్తున పొందింది.

1933 లో మూడు మాసాలపాటు జరిగిన లీప్‌జిగ్ విచారణ సందర్భంలో డిమిట్రోఫ్ ఫాసిజానుండి యుద్ధంనుండి ప్రజానీకాన్ని రక్షించే నిమిత్తం సామ్రాజ్యవాదులకు ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాట స్వరూపాన్ని మరింతగా తీర్చిదిద్దారు. ఈ పోరాటంలో సోవియట్ యూనియన్ అనుసరించుతున్న అగ్రశ్రేణి పాత్రను ఎత్తి చూపారు. దుష్ట శక్తులకు వ్యతిరేకంగా పోరాటం జరుపుతున్న శ్రామికవర్గంయొక్క సంఘటిత పోరాట పటిమనుకూడా ప్రదర్శించారు.

లీప్‌జిగ్ విచారణ జరిపి 35 సంవత్సరాలు గడచిపోయింది, రెండవ ప్రపంచ యుద్ధాన్ని రగుల్కొల్పిన దుష్ట శక్తులు

ఆ మంటల్లో శలభాలుగా మాడి వచ్చారు. సోషలిజం నేడు ప్రపంచ వ్యాపిత శక్తిగా రూపొందింది. అంతేగాక ఇతర అభ్యుదయ కాముకశక్తులను కూడాకలుపుకొని ప్రపంచంలోని నిర్ణయాత్మక శక్తిగా రూపొందింది. అయినప్పటికి సామ్రాజ్యవాదం యింకా జీవించి వుండటంచేత నూతన యుద్ధ పరిస్థితులు కూడా ఏర్పడివున్నాయి.

అమెరికాలాంటి సామ్రాజ్యవాద దేశంలో అభివృద్ధి నిరోధక శక్తులు బలపడి ఫాసిజం ఏర్పడే పరిస్థితులుకూడా వున్నాయి. అనేక దేశాల్లో దోపిడీవర్గం నిలిచివుంది. ఆ దేశాల్లో శ్రామికవర్గం దోపిడీవర్గంమధ్య వైరుధ్యాలు కొనసాగుతున్నాయి

శ్రామికవర్గ ఉద్యమంలోకూడా కొన్ని అభిప్రాయభేదాలు వున్నాయి. కాని, యివి

నెదియూనెదేవ్

దోపిడీ వర్గానికి, శ్రామికవర్గానికి మధ్యనున్న వైరుధ్యాలవంటివి మాత్రం కాదు.

కమ్యూనిస్టుపార్టీ ఎత్తుగడలు ఎల్లప్పుడూ ప్రజలలో ఐక్యత రగిల్చేవిగాను, దుస్సాహసిక దర్యాలకు, దహనాలకు వ్యతిరేకంగాను శ్రామిక ప్రజలను తమవైపు తిప్పుకొనిరావడానికి సమచిత పోరాటాలను అభివృద్ధి చేసేవిగాను, శాంతి అభ్యుదయాలను సాధించేవిగాను ఉంటాయని జార్జిడిమిట్రాఫ్ చారిత్రాత్మకమైన లెప్జిగ్ కేసు విచారణ సందర్భంలో నొక్కి చెప్పారు.

ఫాసిజానికి లొంగిపోయే తత్వానికి వ్యతిరేకంగాను, రివిజనిజానికి వ్యతిరేకంగాను పోరాటంజరపాలని ఆయన ఉత్తేజకరమైన పిలుపు యిచ్చి విజ్ఞతాపూర్వకమైన సూచనలు చేశారు. కార్మికవర్గ ఉద్యమాన్ని దుస్సాహసిక దర్యాలకు దింపే, కార్మికవర్గ అగ్రగామిని తన సహజ మిత్రులనుండి దూరపరిచే ప్రధాన్యమిక పోరాటంలో వివిధ పక్షాలను గెంతి ముందుకుపోయే అతివాద పెడధోరణులకు వ్యతిరేకంగాకూడా పోరాటాలని పిలుపు యిచ్చారు. వర్గ పోరాటంనుండి గుణపాఠాలను, నిర్ణయాలను నేర్చుకుంటూ అతివాద పెడధోరణిని లోగడ లెనిన్‌వలె బాల్యారిష్టం" అని పిలువకుండా, దీనిని "దోరగా పాతుకుపోయిన దుర్గుణంగా పిలిచారు. దీనిని కొన్ని పార్టీలలో నిర్మూలించడానికి ఎంతో కృషిచేశారు. ముఖ్యంగా కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ 7వ కాంగ్రెసుకు యిచ్చిన నివేదికద్వారా ఈకృషి సాగించారు.

సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిపే పోరాట సమస్యలను పరిష్కరించడంలో కార్మికవర్గ కార్యకర్తలు రెండవ ప్రపంచ యుద్ధానికి వ్యతిరేకంగానూ, ఫాసిజానికి వ్యతిరేకంగాను జరిపిన పోరాట విప్లవ సంప్రదాయాలను, ఈ సంప్రదాయాలు మూర్తీభవించిన లెప్జిగ్ విచారణలోసహా పాత అనుభవాలను ఎల్లప్పుడు జ్ఞప్తియందుంచుకోవాలి.

ఈ దశలో జార్జి డిమిట్రాఫ్ ప్రతిభ రెండు విషయాలలో ప్రదర్శితమైంది. అభివృద్ధికర శక్తుల ఐక్యతగురించిన సమస్యలవిషయంలో డిమిట్రాఫ్ నిర్మాణాత్మకమైన అనేక వివరణలను యిచ్చారు. శ్రామికవర్గ అంతర్జాతీయత ప్రాధాన్యతను సిద్ధాంత రీత్యా అవగతంచేశారు. అయన నొక్కి చెప్పారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరుపవలసిన పోరాటంలో సోవియట్ యూనియన్‌కు ఇతర దేశాల ప్రజలకు మధ్యగల ఉమ్మడి ప్రయోజనాలను వివరించారు.

1930-40 ల మధ్య జార్జి డిమిట్రాఫ్ చూపిన దూరదృష్టి ఆ తరువాత కార్మికవర్గ నియంతృత్వం ధరించిన నూతనస్వరూపమైన జనతంత్ర ప్రజా స్వామ్య ఆవతరణ సందర్భంలో రుజువైంది. ఈ నూతన స్వరూపంలో ఆనాడు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరుపబడిన పోరాట అనుభవాలు, జాతీయ ప్రత్యేకత యిమిడివున్నాయి. జార్జి డిమిట్రాఫ్ ప్రసంగాలలో అంతర్భూతంగా ఉన్న ఈ సిద్ధాంత సంపదను నిర్మాణాత్మకంగా వినియోగించుకొనడంలో అరుణిక కాలానికి దాని ఆదరణ యుక్తమైన ప్రాధాన్యత ఏమిటో స్పష్టమైంది.

ఫాసిజాన్ని అడ్డుకొట్టడంలో ఎంతో ధైర్యవంతంగా, పౌరుషవంతంగా జార్జి డిమిట్రాఫ్ ఇంకా వేలాది సమరయోధులు చూపినఅదర్శాన్ని నెలకొల్పిన త్యాగాన్ని తిరిగి అభివృద్ధి విరోధక శక్తులు నేడు విజృంభించుతున్న సమయంలో ఎంతగానో అనుసరించవలసి ఉంది. జార్జి డిమిట్రాఫ్ సాగించిన పోరాటాన్ని ఈ నాడు అభివృద్ధి నిరోధక శక్తులు మరుగుపరచడానికి, వాస్తవాలను కప్పిపుచ్చడానికి వక్రీకరించి వ్రయత్నిస్తున్నాయి. తమ పూర్వ తరాలలో పోరాడినవారిపట్ల విధేయత చూపుతూ, ప్రపంచంలోని అభివృద్ధిగాములు తమ తమ విప్లవ శ్రామిక పార్టీల నాయకత్వాన ఈ సంప్రదాయాలను ముందుకు తీసుకొని పోతున్నారు. ఫాసిస్టు వ్యతిరేక పోరాటంలో మహోన్నత వ్యక్తిగా, కార్మికవర్గ మహా వ్రతనిధిగా, మహోజ్జ్వల చరిత్ర నిర్మించిన జార్జి డిమిట్రాఫ్ ఈ మహాప్రస్థానంలో, అరుణారుణ తారగా వెలుగొందుతున్నారు.

ఉన్నత అధికార్లు సాహిత్య వేత్తల పేరుతో మోసం

న్యూఢిల్లీ, డిసెంబరు 21

కొంతమంది మోసగాళ్లు ఉన్నత పదవులలోని అధికార్లు, సుప్రసిద్ధ సాహిత్యవేత్తల పేర్లను ఉపయోగించుకుని వ్యక్తిగతంగా లాభాలు పొందేందుకు జరిపిన ప్రధాన నేరాలపై కేంద్ర గూఢచారిశాఖ ఎరిశీలనలు జరుపుతోంది.

ఒక కేసులో భారతప్రభుత్వ కార్యదర్శి పేరుతో కొంతమంది వ్యక్తులు మోసపు నిపాదు ఉత్తరాలు జారీచేశారు.

ఆ మోసగాళ్ళ వద్ద కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి పేరుతో అచ్చువేయబడిన ఖాళీ లెటర్ హెడ్‌లు కూడా వున్నాయి. ఆ లెటర్ హెడ్‌లు బీహారులోని ధన్‌బాద్‌లో ఒక ప్రెస్సులో అచ్చువేయబడ్డాయి.

ఖాళీ కాగితాలపై సైపు చేయబడిన నిపాదు ఉత్తరాలపై ప్రభుత్వ కార్యదర్శి పేరుతో దొంగసంతకాలు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర గూఢచారిశాఖ కొంతమందిని అరెస్టుచేసినట్లు కూడా తెలుస్తోంది.

ఒక సుప్రసిద్ధ రచయిత పేరుతో వ్రాసి అచ్చువేసిన సమాచారానికి హానికరమైన పుస్తకాలు 3000 కాపీలు, బొంబాయికిచెందినసినిమా రచయిత పేరుతో వ్రాయబడిన ఒక సినిమా కథ, ఢిల్లీలో నేర నిరోధకశాఖ జరిపిన సోదాలో పట్టుబడ్డాయి.

నేర నిరోధకశాఖ యింతవరకు జరిపిన సోదాలలో మొత్తం 6000 పైటిల్స్, కొన్ని పత్రాలు కూడా పట్టుబడ్డాయి.

రొంపిచర్ల హత్య కేసులో 1, 2 ముద్దాయిలకు యావజ్జీవ శిక్ష

నర్సరావుపేట, డిసెంబరు 22

గుంటూరుజిల్లా, నర్సరావుపేట తాలూకా. రొంపిచర్లలో జరిగిన సరికొంత కోటరం రాజు హత్యసందర్భంగా, 1, 2 ముద్దాయిలు శ్రీయుతులు రాయవరపు పున్నయ్య, కోటేశ్వరరావులకు యావజ్జీవకారాగారవాస శిక్షను విధించారు. ముద్దాయిలుగా పేర్కొన్న వడాల మల్లారెడ్డి సాంబశివరెడ్డి, మాదినేని వెంకటేశ్వర్లుపై ఆరోపణ రుజువుకాలేదని గుంటూరు జిల్లా సెషన్సుకోర్టు న్యాయాధీశ శ్రీ యస్. మధుసూదనరావు తన తీర్పులో పేర్కొన్నారు.

శ్రీ పున్నయ్య స్థానిక స్వతంత్రపార్టీనాయకులో ఒకరు, శిక్షపడిన 1, 2 ముద్దాయిలు తరపున శ్రీయుతులు కర్రి కరసింహారావు, పి. యస్ ఆర్. కృష్ణయ్య చౌదరి లు వాదించారు. 3, 4, 5 ముద్దాయిల తరపున శ్రీయుతులు యస్. వి. యల్. నరసింహం, సి హెచ్. యల్. కొంతారావులు వాదించారు. ప్రాసిక్యూషన్ తరపున అడ్వకేట్ శ్రీ నరసిరెడ్డి వాదించారు.

రాష్ట్రాల అభివృద్ధిలో వ్యత్యాసం త్వరలో తొలగుతుందని శ్రీ మురార్జీ ఆశాభావం

బెంగుళూరు, డిసెంబరు 21

రాష్ట్రాల అభివృద్ధిలో వ్యత్యాసమున్నదని, త్వరలోనే ఆ వ్యత్యాసం తొలగిందబడుతుందని నేడిక్కడ ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ అన్నారు.

సింగాజీ ఫ్యాక్టరీ కొత్తవిభాగానికి ప్రారంభోత్సవం చేస్తూ పై విధంగా అన్నారు.

రానున్న దశాబ్ద కాలంలో ఆర్థికాభివృద్ధి రెట్టింపు అవుతుందని అన్నారు.

విదేశీ సహాయంపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాల్సిన అవశ్యకత ఉన్నది.

నకిరికల్లు వద్ద బస్సు ప్రమాదం 5 గురికి గాయాలు

నర్సరావుపేట, డిసెంబర్ 22

గుంటూరుజిల్లా నకిరికల్లువద్ద ఆర్.టి.సి. బస్సు ఒకటి తల్లక్రిందులుగా పడిపోవటంతో, 5 గురు ప్రయాణీకులకు బలమైన గాయాలు తగిలాయి. గాయాలు తగిలినవారిలో ఒక బాలిక ఎరిస్థితి ప్రమాదకరంగా వున్నది.

ఈ ప్రమాదం నిన్న సాయంత్రం 4 గంటలకు జరిగింది. ప్రమాదానికి లోనైన బస్సు మాచర్లనుండి చీరాలవెళుతున్నది. గాయపడిన వారి నందరిని నర్సరావుపేట ఆస్పత్రికి చేర్చారు.

యువజన సమస్యల పట్ల సదవగాహన

—రాష్ట్రపతి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, డిసెంబరు 22

సర్వులకూ ఆమోదయోగ్యమైన నూతన సాంఘిక విధాన స్థాపనకు నూతన పంథా అన్వేషణకై కృతనిశ్చయులైన నేటి యువజనుల సమస్యల, ఇబ్బందులపట్ల అత్యంత అనుకూల, సానుభూతి వైఖరి అవలంబించాలని నేడిక్కడ రాష్ట్రపతి డా. జాకీర్ హుస్సేన్ అన్నారు.

నేడిక్కడ విశ్వ యువక కేంద్రానికి ప్రారంభోత్సవంచేస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

పనిచేయడానికి, జీవించడానికి, నేర్చుకొనడానికిగాను నూతన పద్ధతుల నూతన విలువల, నూతన భావాలకై యువజనులు యింకా తవ్వుల్లాడుతున్నారని అన్నారు.

నేడు ప్రతిచోట జరుగుతున్న యువజనుల ఉద్దేశపూర్వకమైన దర్యలలోని భావాలను అవగాహన చేసుకొనడానికి కొంత వ్యవధి అవసరమని అన్నారు.

బెంగుళూరులో కుళాయిల బంద్

ట్రాన్స్‌ఫార్మర్ తగలబడిన ఫలితంగా

బెంగుళూరు, డిసెంబరు 22

బెంగుళూరు నగరంలో నిన్నటి దినమంతా ఒక్క చుక్క నంపునీరు లభ్యంకాని ఎరిస్థితి యేర్పడింది.

మున్సిపలు నీరు లేకుండానే రండాన్ నందుగ జరుపు కోవలసి వచ్చింది.

నిన్న ఉదయం ట్రాన్స్‌ఫార్మర్ తగులబడిన ఫలితంగా కుళాయిలు నీటి సరఫరా నిలచిపోయింది.

12 గంటల అనంతరం విద్యుత్‌కోర్డు ప్రయత్నాలవల్ల విద్యుత్ సరఫరా పునరుద్ధరింప బడింది.

సంప్రతింపుల వైఫల్యం

కేరళ రోడ్డు రవాణా కార్మిక సమ్మె సందర్భంగా

తిరువనంతపురం, డిసెంబరు 21

రెండు రోజులుగా జరుగుతున్న కేరళ రోడ్డు రవాణా కార్మికుల సమ్మె ఉపసంహరణకు నేడు యిక్కడ జరిగిన సామరస్య పూర్వక సంప్రదింపులు విఫలమయ్యాయి.

ఐదు గంటలపాటు జరిగిన సంప్రతింపులలో విసాదాస్పదమైన ఏ అంశంపైనా ఒప్పందం కుదిరలేదని ఒక అధికార ప్రతినిధి చెప్పారు.

రవాణా కార్మికుల సమ్మెపై పరిశీలన జరిపేందుకు ఐక్య సంఘటన సమన్వయ సంఘ సమావేశం వెంటనే జరపాలని కేరళ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి డిమాండ్ చేశారు.

అడ్జూడికేషన్ ప్రతిపాదన

కేరళ రోడ్డురవాణా కార్పొరేషన్‌లోని వివిధ విధానాల ఏకీకరణతోసహా, వివిధ సంఘాల డిమాండ్లను అడ్జూడికేషన్ తీర్పుకు నివేదించేందుకు మేనేజిమెంటు సిద్ధంగా వుందనీ, అయితే ఉద్యోగుల రిక్రూట్‌మెంటును పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు వప్పగించడం, అప్పీల్ బోర్డును పునర్నిర్మించాలన్న డిమాండ్లను అడ్జూడికేషన్ తీర్పుకు నివేదించ బోవడంలేదనీ కార్పొరేషన్ చైర్మన్ ఎం. ఎం. చెరియన్ నేడుచెప్పారు.

మేనేజిమెంటు సహృద్భావాన్ని గమనించి. ఉద్యోగులు వెంటనే తిరిగి పనులలో చేరాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సమ్మెలో పాల్గొన్నఉద్యోగులు ఎవరిపైనా కక్ష సాధింపు దర్యలు అమలు జరపమని ఆయన హామీ యిచ్చారు.

చతుర్థ ప్రణాళికలో పారిశ్రామిక విధానం: ఎగుమతి ప్రయోజనాలకు అనుగుణంగా వుంటుందని శ్రీ తె. బి. లాల్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 22

చతుర్థ ప్రణాళికా కాలంలో పారిశ్రామిక అభివృద్ధి విధానం ఎగుమతి ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుందని వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ తె.బి. లాల్ నిన్న ఇక్కడ అన్నారు.

ఇంజనీరింగు ఎగుమతి అభివృద్ధి సమితి సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

యంత్రపరికరాలను దిగుమతి చేసుకొనడం, ఎగుమతులకు రొక్క రూపేణా సబ్సిడీ విధానం కొనసాగింపు, పారిశ్రామిక శక్తుల విస్తరణను అంతర్జాతీయ ధరలకు ముడిసరుకులను ఈ విధానం అనుమతిస్తున్నదని ఆయన చెప్పారు.

నిషేధింపబడిన భాగాలను ఎగుమతి చేసేందుకు ఉత్పత్తి చేయడానికి వినియోగించినట్లయితే వాటి దిగుమతిని పరిశీలిస్తామని అన్నారు.

ఈ సౌకర్యాలను పూర్తిగా వినియోగించుకోవలసిందిగా పారిశ్రామిక శాఖలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉత్పత్తుల నాణ్యతను పెంచడానికి పరిశ్రమలలో స్వయం క్రమశిక్షణ అవసరమని కూడా తెలిపారు.

వర్తమాన, సంపన్న దేశాలలో ఉత్పత్తులకు మార్కెట్టు సంపాదించుకొనడానికి ద్విముఖ ప్రయత్నం జరిపితే ఎక్కువగా ఎగుమతులు చేయడం సాధ్యమని శ్రీ లాల్ అన్నారు.

పారిశ్రామికంగా అభివృద్ధిచెందిన దేశాలకు అవసరమైన సగంవరకు తయారైన వరకుంను సరఫరా చేయగలిగిన స్థితిలో భారతదేశం ఉన్నదని ఎగుమతిదార్లు ఆయా దేశాలను నమ్మతింపచేయాలని అన్నారు.

1973-74 నాటికి రు. 500 కోట్లు ఎగుమతి లక్ష్యాన్ని సాధించడానికి ఇంజనీరింగు పారిశ్రామిక శాఖలు కృషిచేస్తాయనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

జాంబియా అధ్యక్షులుగా కౌండా

లుకాసా, డిసెంబర్ 21

జాంబియా అధ్యక్షుడుగా డా॥ కెన్నెత్ కౌండా తిరిగి నేడు ప్రమాణం చేశారు. గత గురువారం జరిగిన సార్వత్రిక ఎన్నికలో పాలక పార్టీ అయిన యునైటెడ్ నేషనల్ ఇండిపెండెన్సు పార్టీ జాతీయ అసెంబ్లీలో మెజారిటీ సంపాదించింది.

నేటి ఉదయం వరకు పా

అడ్జూడికేషన్ యంత్రాంగం కార్మికుని ప్రథమ శత్రువు

—ఉపరాష్ట్రపతి ప్రసంగం

కాన్పూర్, డిసెంబరు 21

"అడ్జూడికేషన్ యంత్రాంగం కార్మికుల ప్రథమ శత్రువు అనినేడు ఇక్కడ భారతఉపరాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి అన్నారు.

కార్మికుల వివాదాల పరిష్కారానికి, పారిశ్రామిక ప్రశాంతతకు రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో శాశ్వత త్రైపాక్షిక కమిటీల ఏర్పాటు అవసరం అని ఆయన అన్నారు.

అడ్జుడికేషన్‌కు నివేదించబడంతో సామరస్య పరిష్కారం సుకరదనీ, కార్మికులు, యజమానులు ప్రభుత్వ ప్రతినిధులతో త్రైపాక్షిక సమావేశంలో వివాదాలు పరిష్కరించుకోవాలని ఈసమావేశాలు నెలకు ఒక సారి జరగాలని ఆయన అన్నారు.

శ్రీ గిరి, శ్రీ హరిహరనాథ్ శాస్త్రి వంస్మరణార్థం ఒక సంచికను విడుదల చేశారు. కార్మికులు తమలో తాము ఐక్యతను పెంపొందించుకోవాలని ఆయన ఈ సందర్భంగా ఉద్బోధించారు.

బాలభారతి లలితకళా సమితి ప్రారంభోత్సవం

విజయవాడలో

విజయవాడ, డిసెంబరు 21

విజయవాడలోని బాలభారతి హైస్కూలు సహాయార్థం నేడు స్థానిక రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో బాలభారతిలలితకళాసమితి ప్రారంభోత్సవం, జరిగింది. అనంతర్యంగా కుమారి జయశ్రీ (విశాఖపట్నం) నృత్య ప్రదర్శన జరిగాయి. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తన సతీమణితో సహా ప్రదర్శనకు వచ్చారు. అనంతరం సబ్ కలెక్టర్ శ్రీ నాగరత్నం అధ్యక్షతన జరిగిన సభలో శ్రీమతి పార్వతీ శ్రీనివాసన్ ఉపన్యసించారు. శ్రోతలు సుందరతనకాశాను. నాగరత్నం, మాట్లాడారు. శ్రీ దారి స్వాగతం చెప్పారు.

కుమారి జయశ్రీ నృత్యప్రదర్శనలో అందికాభినయం అతిగా లోపినప్పటికీ ఆమె తన విద్వత్తును చక్కగా ప్రదర్శించారు. 'నవరసనాగమాలిక' శ్లోకం 'మదువంశ నుదాంబుధి చంద్ర' 'రామాకలావం' 'హోరీ' అభినయాలు అందంగా ఉన్నాయి. అంతకుముందు బాలభారతి విద్యార్థిని జేవీ విజయశ్రీ నృత్యంచేసింది.

బాలభారతిని రేడియోఅన్నయ్య శ్రీ యేడిద కామేశ్వరరావు 1945 లో స్థాపించారు. 1963 లో పాఠశాలగా విస్తరించింది 1967 లో హైస్కూలుగా ఏర్పడింది.

ఈస్కూలులో ఇతర పాఠ్యాంశాలతోకాక కళలలో ఏదోఒకటి నిర్బంధంగా నేర్పుతారు. అందుకు అదనపు ఫీజు వుంటుంది. 500మందివిద్యార్థులు 25 మందితోఈపాఠశాల ప్రభుత్వ గ్రాంటులు లేకుండా నడుస్తున్నది. పాఠశాలకు 3 అంతస్తుల భవనం నిర్మించాలన్న ప్రతిపాదనలో ఉన్నారు. ఈ పాఠశాలకు వై. వి. రాజ్యలక్ష్మి ప్రిన్సిపాల్‌గా ఉంటున్నారు. (వి. వి.)

అఖిల భారత ఉపాధ్యాయ మహాసభ

రాజస్థాన్‌లో ఈ నెల 27 నుండి

జైపూర్, డిసెంబరు 21

ఈనెల 27 వ తేదీన యిక్కడ అఖిల భారత ఉపాధ్యాయ మహాసభ ప్రారంభమవుతుంది. అయిదురోజులపాటు జరిగే యీ మహాసభను రాజస్థాన్ గవర్నరు శ్రీ హుకుమ్ సింగ్ ప్రారంభిస్తారు.

ఈ మహాసభలో దేశమంతటి నుండి మూడువేల మంది ఉపాధ్యాయ ప్రతినిధులు హాజరవుతారని తలపబడుతోంది.

విజయవాడ సైకిల్ డీలర్ల షాపుల మూసివేత

ప్రభుత్వాధికార్ల దాడులకు నిరసనగా

విజయవాడ, డిసెంబరు 21

సైకిలుడీలర్ల షాపులపై ప్రభుత్వాధికార్ల దాడులకు నిరసిస్తూ పట్టణంలోని అన్ని సైకిలు డీలర్ల షాపులు నిన్నా, నేడూ మూసివేయబడినాయి.

రాష్ట్ర సైకిలు డీలర్ల అసోసియేషన్ అదేశాలనుసారంగా ఈ నెల 20 న జరిగిన పట్టణ అసోసియేషన్ సమావేశంలో పై నిర్ణయం గావింపబడింది. సమావేశానికి శ్రీ ఎం. నరసింహారావు అధ్యక్షత వహించారు.

ప్రస్తుతం సైకిలు పైన్ కొరత ఎంత మాత్రంలేదనీ, అయితే ద్రాండు కొరత మాత్రం ఉందనీ, పైసమావేశంలో సభ్యులు వివరించారు. ప్రభుత్వం క్రొత్తగా అనేక మాన్యుఫాక్చరర్లకు పైన్సులు ఇచ్చినందువల్ల ఇన్సులు 60 కంటేనీలు సరఫరా చేసిన సైకిలు పైన్లు, రిక్షా పైన్లు అమ్ముదానికి షాపులలో సిద్ధంగా ఉన్నాయని వారు తెలియపరిచారు. అన్ని రకాల బ్రాండుల పైన్లను కొని దేశీయ పరిశ్రమలను ప్రోత్సహించాల్సిందని. ప్రజలు కంట్రోలు ధరలను దేశీయ పరిశ్రమలు సరఫరా చేసే అన్నిరకాలపైన్లను ప్రచారం చేయాల్సిందని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు.

గుంటూరు మహిళా రాజకీయ పాఠశాల

అభ్యర్థులకు సూచన

హైదరాబాదు, డిసెంబరు 21

డిశంబరు 28 కుండి గుంటూరులో ప్రారంభమయే రాష్ట్రమహిళాసంఘ రాజకీయ పాఠశాల ప్రారంభోత్సవం అఖిల భారత మహిళాసమాజ్య ప్రధాన కార్యదర్శిని శ్రీమతి విమలా ఫరూఖీ జరుపబడుతుంది.

పాఠశాలకు హాజరయే మహిళల భోజన వసతి ఏర్పాట్లు ఉచితంగా ఆహ్వానసంఘం వారు చేస్తున్నారు.

ఇంతవరకు రాష్ట్రమహిళా సంఘానికి అందిన సమాచారంప్రకారం గుంటూరు, హైదరాబాదు, అనంతపురం, నెల్లూరు, రామగుండం, తదితర పట్టణాల నుండి, గ్రామాలనుండి, పెద్దసంఖ్యలో పాల్గొనగలరని తెలుస్తోంది.

రాష్ట్రం నలుమూలల నుండివచ్చే మహిళా కామ్రేడ్స్ 22వ తేదీసాయంకాలంగానీ, లేదా, 23వ తేదీ ఉదయంగాని గుంటూరు చేరుకొన వలసిందిగా రాష్ట్ర మహిళాసంఘ ప్రధాన కార్యదర్శిని శ్రీమతి గుత్తా సరళాదేవి కోరుతున్నారు. గుంటూరులో దిగిన తోడనే, గుంటూరు-1, కొత్తపేటలోని పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యాలయానికి వెళ్ళవలసిందిగా సూచన.

ముస్లింలకు ప్రధాని సందేశం

రంజాన్ సందర్భంగా

న్యూఢిల్లీ, డిసెంబరు 21

ఈదుల్‌ఫితర్ సందర్భంగా ముస్లింలకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తమ అభినందన సందేశాలను అందజేశారు.

తమ సందేశంలో అన్నిమతాలు ప్రార్థన, ఉపవాసాలకు ప్రాధాన్యతయిస్తాయి. ఆత్మ నిగ్రహం త్యాగనిరతిలో విశ్వాసాన్ని ఎటిష్ట పరంగా చేసుకునేందుకు రంజాన్ సందర్భంగా ముస్లింలకు ఒక అవకాశం లభిస్తుంది. ఈ సందర్భంగా దేశంలోని ముస్లింసోదర సోదరీమణులకు నా హృదయపూర్వక అభినందనలను తెలుపుతున్నాను అని ఆమె పేర్కొన్నారు.

రాష్ట్రపతికి పలుదేశాల నుండి అభినందనలు

రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్రపతి డాక్టరు జాకీర్ హుస్సేన్‌కు పలుదేశాల అభినందనలు తెలిపాయి.

సందేశాలు పంపిన వారిలో ఆస్ట్రేలియా రాజు, పాకిస్తాన్, టర్కీ, ఇరాన్, లెబనాన్ అధ్యక్షులు మలేషియా ప్రధాని వున్నారు.

నాగర్‌కోయిల్ ఉపఎన్నిక

మార్క్సిస్టుపార్టీ పోటీకి కారణాలు

మద్రాసు, డిసెంబరు 21

మా పార్టీని పోటీచేయాలని డిమాండ్ చేసే పార్టీకోరకు మేము పనిచేయం. అందువల్లనే నాగర్‌కోయిల్ ఉపఎన్నికలో మా అభ్యర్థిని పోటీకి నిలబెట్టాం అని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడు ఇక్కడ అన్నారు.

డి. ఎం. కె. అభ్యర్థిని పోటీకి నిలబెట్టాల్సిందిగా మార్క్సిస్టుపార్టీ కోరింది. అయితే అందులో డి. ఎం. కె. విఫలమైంది. ఫలితంగా మార్క్సిస్టుపార్టీ పోటీ చేయడం తప్పనిసరి అయింది అని ఆయన చెప్పారు.

మీ పార్టీ నిర్ణయం పరోక్షంగా కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదం చేయదా? అని ప్రశ్నించగా దానికి మేము చేయదా? ఏమీ లేదు అని ఆయన అన్నారు.

స్వతంత్రపార్టీ, మార్క్సిస్టు పార్టీలతో కూడిన ఐక్య సంఘటన అనేది వుండబోదని ఆయన పునరుద్ఘాటించారు.

విద్యుత్ బోర్డుకు ఇంజంక్షన్ ఆర్డరు

హెచ్చింపు రేట్లు వసూలును ఆపుచేయాల్సిందిగా

అమలాపురం, డిసెంబరు 21

విద్యుత్‌రేటు హెచ్చింపును, హెచ్చింపు రేటు ప్రకారం వసూళ్ళను ఆపుచేయాల్సిందిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. నీలాంతి ఇరువురి విద్యుత్‌కోసం, రాష్ట్ర విద్యుత్‌బోర్డు తాత్కాలిక ఇంజక్షన్ ఆర్డర్లు జారీచేశారు.

టెల్లా ఫొటోగ్రఫర్స్ యూనియన్‌కు చెందిన శ్రీ కాలి శ్రీరాములు 90 మంది తదితరులు పెట్టుకున్న పిటిషన్‌పై ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. వీరి తరపున లయోనెటు శ్రీ పి. వి. ఎస్. రామారావు కేసు వాదిస్తున్నారు. (వి. వి.)

పులిపట్టి కొండలలో గిరిజనులపై పోలీసు కాల్పులు

హైదరాబాద్, డిసెంబరు 21

శ్రీకాకుళంజిల్లా పార్వతీపురం ఏజన్సీ ప్రాంతంలోని పులిపట్టి కొండలకు చెందిన గిరిజనులపై నిన్న పోలీసులు 19 రౌండ్లు కాల్పులు జరిపారు.

గిరిజనులు తుపాకులూ, గొడ్డళ్లు, బాణాలు, అంబులతో తమపైకి దాడికిరాగా వారిని చెదరగొట్టడానికి కాల్పులు జరిపినట్లు పోలీసులు తెలుపుతున్నారు.

కాల్పుల్లో ఎవరైనా గాయపడిందీలేనిదీ తక్షణం తెలియరాలేదని. పోలీసులతో పర్షణ తదుపరి గిరిజనులంతా తప్పించుకుపోయారని, పోలీసు వర్గంలో ఎవరూ గాయపడలేదని నేటి సాయంత్రం ఇక్కడికి అందిన అధికారిక సమాచారం తెలుపుతున్నది.

బర్నాదుగూడకు 1½ మైలు దూరంలో పోలీసుఇన్‌స్పెక్టరు నాయకత్వాన పోలీసు దళం ఒకదాడిజరపడానికి లోయలుగుండా వెళుతుండగా, 5 కొండల శిఖరాలపై ఉన్న వందలాది గిరిజనులు పోలీసులను చుట్టుముట్టి తుపాకికాల్పులు జరిపారనీ, బాణాలు వేశారని, రాళ్ళువిసిరారని ఆ సమాచారం తెలుపుతున్నది.

హెచ్చరికచేసిన తదుపరి కాల్పులు జరుపవలసిందిగా ఇన్‌స్పెక్టర్ ఉత్తర్వు చేశారు.

19 రౌండ్లు కాల్చిన తదుపరి గిరిజనులంతా వెళ్ళిపోయారు. గిరిజనులు విడిచి వెళ్ళిన నాలుగు తుపాకులు తదుపరి పోలీసులకు చిక్కాయి.

హానోయ్‌పై అమెరికా దాడులు

డిసెంబరులో 38 సార్లు జరిగినట్లు వెల్లడి

హానోయ్ డిసెంబరు 21

డిసెంబరు మొదటి రెండు వారాల్లో అమెరికా ఉత్తర వియత్నాం పౌర ప్రాంతాలపై 38 సార్లు విమాన దాడులు జరిపిందని గత రాత్రి "అమెరికా యుద్ధ నేరాలకమిటీ" తన వివరణలో తెలియజేసింది.

ఈ దాడుల్లో 32 మంది పౌరులు మరణించారు. 55 మంది గాయపడ్డారు.

మరోపదిమంది హటిన్ రాష్ట్రంలో మరణించారని ఆ కమిషన్ పేర్కొన్నది.

అభినవ బకాసుర

ఇంధోర్, డిసెంబరు 21

స్థానిక క్రిస్టియన్ కాలేజీకిచెందిన శ్రీ ఎన్. మాలవీయా అనే బి. ఏ. విద్యార్థి నిన్న జరిగిన విందులో 115 "యిమార్రీ"ల (మిఠాయివిశేషాల)ను తిని తిండి పుష్టిలో రికార్డు స్థాపించాడు.

ఆ మిఠాయి బరువు దాదాపు అయిదు కిలోగ్రాములని తెలుస్తోంది.

ఈనెల 24 న ప్రారంభోత్సవం

ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కార్యాలయానికి

ఏలూరు, డిశంబరు 20

ఈ నెల 24 వ తేదీ సాయంకాలం ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ నాయకులు, కానమండలి సభ్యులు శ్రీ విజయరామరాజు యిక్కడ ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిష్టర్‌నం. 4/67) ప్రధాన కార్యాలయానికి ప్రారంభోత్సవం చేస్తారు.

ఉత్సవానికి ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ తె. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహిస్తారు.

ముఖ్యమంత్రికి ఫిలించేంబర్ మెమొరాండం

విజయవాడ, డిసెంబరు 21

ఆంధ్ర ఫిలిం చేంబర్ అధ్యక్షులు శ్రీ జి. కామరాజు, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని నేడు కలిసి ఇటీవల రాష్ట్ర శాసనసభలో తీర్మానించిన వినోదపుపన్ను పట్టవు సవరణబిల్లువల్ల ఎగ్జిబిటర్లకు కలిగే ఇబ్బందులను వివరించుతూ ఒక మెమొరాండం సమర్పించారు.

వాటివలన కలిగే ఇబ్బందులను గురించి వంప్రదించారు. సినిమా యజమానులు వారి ఉద్యోగులు, వారి వారి కుటుంబాలు వినోదపు పన్ను కట్టనవసరము లేకుండా ప్రేక్షకుల మీద ప్రదర్శన చూచుటకు ఏ విధమైన నిరోధములేకుండా చూస్తామని ముఖ్యమంత్రి సానుభూతితో సూచించారు. ఇప్పుడుచేసిన సవరణలు అటు ప్రభుత్వానికే కాకుండా ఇటు సినిమా ఎక్జిబిటర్లకుగూడా ఉచిత ప్రవేశములు ఆవుటకు సహాయకారిగా వుండుటకే నిర్దేశింపబడినవని ముఖ్యమంత్రి వక్కాణించారు.

పాన్సులో భారత రాయబారిగా లండన్‌లో భారత హైకమిషనర్‌గా నున్న శ్రీ డి. యస్. భట్టర్జీని నియమించారు.

శాంతి చర్చలపై అమెరికా-సైగాన్ మల్లగుల్లాలు

సిరస్‌వాన్స్ వెల్లడి

న్యూయార్క్, డిసెంబరు 21

వియత్నాం విస్తృత శాంతి చర్చల్లో సమిష్టిగా మెలగడానికి వీలుగా తమ చేష్టా ప్రాయాలను సరిచ్చుకోవడానికి అమెరికా, సైగాన్ ప్రభుత్వాలు రాత్రింబవళ్ళు పని చేస్తున్నాయని శాంతి చర్చల్లో పాల్గొంటున్న అమెరికా ప్రతినిధి వర్గ ఉపనాయకుడు సిరస్‌వాన్స్ నేడిక్కడ చెప్పారు.

లండన్ నుండి యిక్కడికి వచ్చిన అనంతరం కెన్నెడీ విమానాశ్రయంలో పత్రికల వారితో ప్రసంగిస్తూ ఈ విషయం చెప్పారు.

అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన రిచర్డ్ నిక్సన్‌తో చర్చలుజరుపుతూనా అన్ని వైపులకు ఆయన సమాధానం చెబుతూ ఆయన నన్ను చూస్తారో లేదో అని అన్నారు

అంతకు ముందు పారిస్‌లో వాన్స్ పత్రికలవారితో ప్రసంగిస్తూ అమెరికా, సైగాన్ ప్రభుత్వాల మధ్య అభిప్రాయభేదాలు లేవని అన్నారు.

నాగా దుండగులచే నలుగురి అపహరణ

ఇంఫాల్, డిసెంబరు 21

ఈ వారం ప్రారంభంలో తమకుమన్నులు వెళ్లిండడానికి తిరస్కరించినందుకు, రేషన్లు యివ్వనందుకు నాగా తిరుగుబాటుదారులు కాచ్చార్ విరమణ ప్రాంతంలోనిమూవా సబ్ డివిజన్‌లో మారంఖుల్లెన్ గ్రామానికిచెందిన 4 గురు గ్రామస్థులను యెత్తుకుపోయినట్లు నేడిక్కడ అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

ఆ గ్రామస్థులు ఎక్కడివున్నది మాత్రం యింతవరకు తెలియలేదు.

జిరిబాది సబ్ డివిజన్‌లో బారీత్రెక్రా గ్రామంలో ఒక్కొక్కరు రు. 500/-లు ముడుపు యివ్వనందుకు ఇద్దరు అధికారులను కూడా, మిజో దుండగులకు చెందిన వారు యెత్తుకుపోయినట్లు పై సమాచారంలో తెలియజేశారు.

టాయెన్‌లాంగ్ సబ్‌డివిజన్‌లోని లాకోట వద్ద డిసెంబరు 19 న కేంద్ర సరిహద్దు రక్షకభటులకు, సాయుధ కూలీ, మిజోదుండగులకు మధ్య సుమారు గంటపేపు తుపాకీ కాల్పులు జరిగాయి. ఎవరూ చనిపోలేదు.

కార్మిక సంక్షేమానికి కృషి

మంత్రి కె.వి. నారాయణరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబరు 21

పారిశ్రామికశాంతి, రాష్ట్ర ఆర్థిక సుస్థిరత, శ్రామిక ప్రజల సంక్షేమం కొరకు తమ శక్తివంచన లేకుండా తమకున్న అధికారాలను వినియోగించవలసిందిగా కార్మిక, వాణిజ్య, గనులశాఖ మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి యిక్కడ యజమానులకు, కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

వాణిజ్య, వ్యాపార, పరిశ్రమకు చెందిన కార్మికసంస్థల నాయకుల ప్రతినిధుల మహాసభకు అధ్యక్షత వహిస్తూ యీ విషయం చెప్పారు.

ఈ మహాసభ రెండు రోజులపాటు జరిగినిన్న ముగిసింది.

అధికంగా పరిశ్రమలను ఆకర్షించే అధిక పెట్టుబడికి ప్రోత్సహించే వాతావరణం సృష్టించవలసిన అవసరం వుందని ఆయన అన్నారు.

జాతీయ లేబర్ కమిషన్‌లోతన నివేదికను అందజేసిన తరువాతనే దేశం మొత్తానికి ఒకే రకమైన కార్మిక విధానం ఏర్పాటు చేయడానికి అవకాశం వుంటుంది.

రెట్టింపు బంగాళా దుంపల ఉత్పత్తికి అవకాశాలు

శాస్త్రవేత్తల ఆశాభావం

న్యూఢిల్లీ, డిసెంబరు 21

మంచి విత్తనాలతో అభివృద్ధికరమైన పద్ధతులలో ప్రస్తుతం ఉత్పత్తి అవుతున్న 40 లక్షల టన్నుల బంగాళాదుంపల ఉత్పత్తిని రెట్టింపు చెయ్యవచ్చునని వ్యవసాయ శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

బారిగోలోని 9 బంగాళాదుంపల పరిశోధన సంస్థల్లోను ఒకవైపు నీమ్లా పరిశోధక సంస్థ వివిధ రకాల బంగాళాదుంపల విత్తనాలను రూపొందించింది. ప్రస్తుతం సంకరజాతి బంగాళాదుంపలను అభివృద్ధి చేసేందుకు పరిశోధనలు జరుపుతోంది.

విత్తనాలసరాసరిగా ఎద్దతివర్గ హెక్టారుకు 300 నుండి 500 క్వింటాల్‌ల బంగాళాదుంపలను ఉత్పత్తి చేయడానికి అవకాశం ఏర్పడింది.

జలంధర్ పరిశోధక కేంద్రం యింత వరకు అధిక పంటనుండే 14 రకాల బంగాళాదుంప విత్తనాలను రూపొందించింది. ఆ కేంద్రం 1967-68 లో 10,700 క్వింటాల్‌ల బంగాళా దుంపలను ఉత్పత్తిచేసి, రు. 5,08 లక్షలు లాభం ఆర్జించింది.

జాతీయస్థాయి కలిసి ఒక లక్షకు పెట్టుకొని సంయుక్తంగా కృషిచేసి, ఆ పద్ధతిని పంచుకోవచ్చని సలహా ఇచ్చారు. (వి.వి.)

న్యూఢిల్లీ, డిసెంబరు 21

ఇరాన్ రాజు మహమ్మద్ రజా పహ్లవీ జనవరి 2 నుండి 13 వ తేదీ వరకు అధికార రీత్యా పర్యటిస్తారని నేడు యిక్కడ ప్రకటించబడింది.

వేరుశనగ ఎగుమతిదార్లకు అభివృద్ధి సహాయం

ప్రభుత్వ పరిశీలన

న్యూఢిల్లీ, డిసెంబరు 21

వేరుశనగకాయలను ఎగుమతి చేయడం వలన ఎగుమతిదార్లు పొందుతున్న నష్టాలను భర్తీచేయడానికి అభివృద్ధి సహాయం పేరుతో వారికి నష్టపరిహారం యిచ్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది

వాణిజ్య ఉపసంఘం చేసిన సిఫారసు ననుసరించి పై పరిశీలన జరుగుతున్నది.

ఇటీవల వేరుశనగ ఉత్పత్తుల ఎగుమతులు బాగా తగ్గడానికి గల కారణాలను పరిశీలించడానికి ఈ ఉపసంఘాన్ని నియమించారు.

వేరుశనగ ఎగుమతులలో టన్ను 1 కు రు. 70 లనష్టం వస్తున్నదని ఉపసంఘం నివేదికలో తెలిపారు.

ఎగుమతుల స్థాయిపై ఈ నష్టపరిహారం అరికడ వుంటుంది.

వాణిజ్య, పారిశ్రామిక, ఆర్థిక మంత్రిత్వశాఖల ప్రతినిధులతో సంప్రతింపులు జరిపి అభివృద్ధి సహాయ పథకం వివరాలను రూపొందిస్తారు.

ఎగుమతిదార్లు అసోసియేషన్ అంతర్గత క్రమశిక్షణను కట్టుబడిఉన్నారని వేరుశనగ ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి అసోసియేషన్ సమాచారమిచ్చినందే వారికి సహాయాన్ని మంజూరు చేయరు.

ఐక్యసంఘటన ప్రభుత్వాలు దేశానికి మేలు చేయలేదట!

ప్రధాని ప్రసంగం తీరు

బులాండ్‌శహర్, (యు.పి.) డిసెంబరు 21

కొద్దికాలంపాటు మాత్రమే ప్రభుత్వంలో వున్న సంయుక్త విధాయక్‌దళ్ ప్రభుత్వాలు, ప్రత్యేకించి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంరాష్ట్రాభివృద్ధికికాని, దేశాభివృద్ధికిగాని కృషిచెయ్యలేకపోయాయని ప్రధాని ఇందిరాగాంధీ నేడిక్కడ విమర్శించారు.

1967 సార్వత్రిక ఎన్నికల అనంతరం వివిధ రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత, వాటిని తాను అభినందించినట్లు, వాటికి కేంద్ర సహకారం, సహాయం లభిస్తుందని వాగ్దానం చేసినట్లు యిక్కడ జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ చెప్పారు.

తర్వాత ఆ ప్రభుత్వాలు ఆంతరంగిక విభేదాలతో ఏమీ చెయ్యలేకపోయాయనీ, కొన్ని ప్రభుత్వాలు, కేంద్రం సహాయం చేసినా సహాయం చెయ్యలేదని కేంద్రాన్ని నిందించాయనీ చెప్పుకున్నారు.

ఏ సమస్యపైనా ఎస్.సి.డి. ప్రభుత్వాలు ఎప్పుడూ ఐక్యంగా లేవనీ, ప్రతి రోజూ వారి విభేదాలు పార్లమెంటులో ప్రతిబింబిస్తూంటే, వారు ప్రభుత్వాన్ని ఏ విధంగా నిర్వహించగలుగుతారనీ ఆమె చెప్పుకున్నారు.

"ఇందిరాగాంధి-వెనక్కుపో"

ప్రధాని సభలో నినాదాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 21

నిన్న సాయంత్రం ప్రధాని ఇందిరాగాంధి యిక్కడొక సభలో ప్రసంగిస్తుండగా కొంతమంది విద్యార్థులు ఇందిరాగాంధి-వెనక్కుపో అని కేకలువేసి సభకు అంతరాయం కల్గించారు.

వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులపై పోలీసుల అత్యాచారాలను అరికట్టే కరవుత్రాలను సభలో విద్యార్థులు విరజిమ్మారు

ఇర్విన్ కళాశాల అవరణలో, ఢిల్లీ విశ్వవిద్యాలయ యూనియన్‌కు ప్రారంభోత్సవం చేస్తూ ఇందిరాగాంధి ప్రసంగిస్తుండగా ఈ ఘటన జరిగింది.

సుమారు 20 నిముషాలు సభా కార్యక్రమాలు నిలిచిపోయాయి. విద్యార్థులు కుర్చీలు విసిరి కొట్టడంతో, సభలోని మహిళా ప్రాంగణం వదలి పరుగులు తీశారు.

విద్యార్థులను ప్రధాని మందలించుతూ ఇటువంటి తర్కలవల్ల నారించేది ఏమీలేదని అన్నారు. పాతతరం విద్యార్థులు అశేష త్యాగాలద్వారా సాధించిన స్వాతంత్ర్యానికి విద్యార్థులు ప్రమాదం తెచ్చి పెడుతున్నారని అన్నారు.

కొంత సేపటికి పోలీసులు, వాలంటీర్లు కలిసి, నినాదాలు చేస్తున్న విద్యార్థుల్ని బయటికి తీసుకుపోయారు.

కొంతమందిని పోలీసులు తర్వాత అరెస్టు చేశారు.

రు. 19 కోట్లు వ్యవసాయ రుణాలు

గుజరాత్ రైతాంగానికి సహకార బ్యాంకిచే

అహమ్మదాబాదు, డిసెంబరు 21

1968-69 సంవత్సరంలో గుజరాత్‌కు చెందిన వ్యవసాయ కార్యక్రమాలను రైతాంగానికి రాష్ట్ర సహకారభూమి అభివృద్ధిబ్యాంక్ మంజూరు చేసింది. 19 కోట్లు రుణం యిస్తుంది.

ఈ విషయాన్ని అ బ్యాంక్ చైర్మన్ నేడిక్కడ చెప్పారు.

1967-68 లో ఆ బ్యాంకు సుమారు రు. 18.68 లక్షలు రైతులకు అప్పులు యిచ్చింది. వర్షాలు జరుపుతారు,

ప్రధాని వక్ర భాష్యంపై ఉ.ప్ర. ఉపాధ్యాయుల విమర్శ

లక్నో, డిసెంబరు 21

ఏవో రాజకీయ పార్టీల ప్రోద్బలంతో ఉత్తరప్రదేశ్ మాధ్యమిక ఉపాధ్యాయులు సమ్మె చేస్తున్నారన్న ప్రధాని ఇందిరాగాంధీ వక్రవాఖ్యానాన్ని ఉపాధ్యాయసంఘ కార్యాచరణ సమితి నేడు తీవ్రంగా విమర్శించింది.

సత్యాగ్రహానికి యింతమంది కార్యకర్తలను పంపగల రాజకీయ పార్టీ ఏదీలేదని కార్యాచరణ సమితి తన ప్రకటనలో పేర్కొంది.

అదివారంనాడు ఈద్ పండుగ సందర్భంగా లక్నోలో సత్యాగ్రహం జరపబడదని ఉపాధ్యాయసంఘం తీర్మానించుకుంది.

ప్రజాభిప్రాయాన్ని ఉద్యమానికి సమీకరించుకోవడానికిగాను జిల్లా ఉపాధ్యాయులు ప్రచారాన్ని ఉధృతం చెయ్యాలని రాష్ట్రసంఘం ఆదేశించింది.

ఉత్తరప్రదేశ్ గవర్నరుకు వినోబాభావే విజ్ఞప్తి

ఉత్తరప్రదేశ్ మాధ్యమికోపాధ్యాయ సంఘ నాయకులతో చర్చలుజరిపిన విమ్మట ఆచార్య వినోబాభావే ఉపాధ్యాయులకోర్కెలు న్యాయవిహితమైనవని పేర్కొంటూ, వాటిని పెన్నెవటనే తీర్చవలసిందిగా ఉత్తరప్రదేశ్ గవర్నరు శ్రీ బెజవాడ గోపాలరెడ్డికి విజ్ఞప్తి చేశారు.

అల్బేనియాలో భారీయెత్తున చైనా సైనిక దళాలు

లండన్, డిసెంబరు 21

అల్బేనియాలో భారీయెత్తున చైనా సైనిక సంబలనం వున్నట్లు తెలుస్తున్నది.

మధ్యధరా సముద్రంలో మరో కొత్త రాజ్యం ప్రత్యక్షం అయ్యింది. అని ప్రాగ్ రేడియో బాల్కన్ విలేకరి కారెల్ జెడ్ కనీస్కీ వ్రాశాడు.

అల్బేనియాలో పూర్వపు సోవియట్ సబ్ మెరైన్ స్థావరాలను చైనా ఆక్రమించుకొన్నదని చైనా వ్యవహారాల యుగోస్లోవియా నిపుణుడు టోరిస్ హ్రుజక్ తెలిపాడు. ఏడ్రియాటిక్ తీరంపై చైనా-అల్బేనియా అధికారులు కొత్త భద్రతా చర్యలను విధించారని ఆయన చెప్పారు.

చైనా ఆంతరంగిక జీవితంలో కల్లోల పరిస్థితి ముగిసిందనీ, మావోవిజయం పొందాడనీ, అంతర్జాతీయ సంబంధాల కొరకు నూతన ప్రయత్నాలు చేస్తున్నాడని ఆయన అన్నారు.

సోషలిస్టు దేశాలతో స్నేహ సహకారాలు

జెక్ జాతీయ అసెంబ్లీ ధృవీకరణ

ప్రాగ్, డిసెంబరు 21

బల్గేరియా, హంగరీ, రుమేనియాలతో స్నేహం సహకారం, పరస్పర సహాయం ద్వేషత ఒప్పందాలకుజెకోస్లోవేకియా జాతీయ అసెంబ్లీ నేడు ధృవీకరించింది.

జెకోస్లోవేకియా సర్వసేనాని, సోషలిస్టు రాజ్యాలకు విరోధుడు, విశ్వాస పాత్రమైన దేశంగా భాగస్వామిగా వుంటుంది, ఒప్పందాలను పూర్తిగా అమలు పరుస్తుందని అంతరమందు జాతీయ అసెంబ్లీలో ప్రసంగిస్తూ వెలువరుచు చెప్పారు.

సముద్రగర్భ అన్వేషణకు శాశ్వత కమిటీ

ఐ. రా. స. చే ఏర్పాటు

ఐ. రా. స. డిసెంబరు 21

సముద్ర గర్భ అన్వేషణకై 42 దేశాలతో ఒక శాశ్వత కమిటీని ఐ.రా.స జనరల్ అసెంబ్లీ నేడు ఏర్పాటుచేసింది.

సముద్రగర్భ అన్వేషణ మరింత మెరుగు పరచడానికి, సముద్రవర్ణాన్ని ఉపయోగించడానికి సంబంధించిన ఉట్టబడ్డ సూత్రాలను ఈ కమిటీ తయారు చేస్తుంది. ఇందులో యిమిడివున్న అన్ని ఆర్థిక, రాజకీయ, సైనిక సమస్యలను పరిశీలిస్తుంది.

ఈ కమిటీలో భారతదేశం, పాకిస్తాన్, సింహళంగూడా వున్నాయి.

గ్రామీణా కుటుంబ నియంత్రణ కేంద్ర డాక్టర్లకు సౌకర్యాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 21

గ్రామీణ కుటుంబ నియంత్రణ కేంద్రాలలో పనిచేసే డాక్టర్లకు నివాస సౌకర్యం కల్పించబడుతుందని నేడిక్కడ ఒక అధికార ప్రకటన వెలువడింది.

నిర్మయించబడిన అర్హతలు కలిగి, భారతీయ వైద్య విధానాలకు సంబంధించి వైద్యం చేస్తున్న వారికి గ్రామీణ కుటుంబ నియంత్రణ కేంద్రాలలో నివసించుటానికూడా ప్రభుత్వం సౌకర్యం కల్పించింది.

గ్రామీణ కైరో రాక

కైరో డిసెంబరు 21

రుమేనియన్ విదేశాంగ మంత్రి అంటోనీ గ్రోమోర్ నేడు కైరో చేరుకున్నారు. ఎగువ నీలిమా నదీతీరపై అస్వాన్ బిర్కిడి [illegible] పనులు చేపట్టుటకు నియంత్రణ అనుమతిస్తూ చేయబడుతున్నాడు.

ప్రమాదాలకు గురైన భారతీయులకు ఇండోనీషియా సహాయం

15 లక్షల రూపాయలు

న్యూఢిల్లీ, డిసెంబరు 21

భారతదేశంలో యిటీవల ప్రమాదాలకు యీతి బాధలకు గురైనవారి సహాయార్థం ఇండోనేషియా 15 లక్షల రుపయా (ఇండోనేషియన్ నాణాలు) లను యిచ్చింది.

ఈ కాస్తాలో మొన్న గురువారంనాడు యీ సొమ్ము చెక్ రూపంలో భారత రాయబారికి అందచెయ్యబ

రేడియో

మంగళవారం డిసెంబరు 24
శక 1890 ⊙ పుష్య 3

విజయవాడ

357.1 మీ 840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం. ప్రసార విశేషాలు; 6.10 భక్తిరంజని - వెంకటాద్రి స్వామి కీర్తనలు, మళయాళపుప్రాంత భక్తి గేయం; 6.40 అం. వా: 6.45 సూక్తి ముక్తావళి; 6.50 పొలం పనులు; 7.00 తె. వా; 7.15 పి. రమణభాస్కర్; 7.45 సంగీత శిక్షణ (జూనియర్లకు); 8.00 హిం. వా; 8.15 అం. వా; 8.30 క్లారినెట్. వీణ - విలయనిద్వాంసులు; 9.00 ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 వనితావాణి - స్త్రీల కార్యక్రమం; 1.30 అం. వా: 1.40 విరామసంగీతము; 1.50 తె. వా; 2.00 వాతావరణ మాతన; 2.01 వనితసంటలు; 2.10 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 పి. రమణభాస్కర్; 5.55 స్థానిక ప్రకటనలు; 6.00అం. వా; 6.05 ప్రాంతీయ వార్తలు; 6.15 పురాణకాలక్షేపం (భాగవతమునుండి); 6.30 చిత్రతరంగిణి; 7.00 తె. వా; 7.15 పంటసీమలు; 7.45 రేడియో వార్తావాహిని; 8.00 పుస్తకసమీక్ష; 8.15 డిల్లీసందడి రిలే; 8 25 గానసుధ; 8.45 హిం. వా; 9.00 అం. వా: 9.15 క్రైస్ట్ దివ్యసందేశం. రైట్ రెవరెండ్ - ఆనందరావు రామ్యూల్; 9.30 సంగీతోత్సవము; 10.30 అం. వా; 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)
62.50 మీ (4800 కిలో సై)

ఉదయం: 6.30 వందేమాతరం; 6.40 భక్తిరంజని; 7.00 తె. వా; 7.15 వి. రిలే; 7.45 సంకీర్తనం; 7.55 సూక్తిముక్తావళి; 8.00 హిం.వా; 8.15 అం. వా; 8.30 వి రిలే; 9.00 వాతావరణసూచన - ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము; 1.00 వనితావాణి; 1.30 అం.వా; 1.40 చిత్రసీమ; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 అం. వా; 6.05 ప్రాం. వా; 6.15 ఉర్దూలో కార్యక్రమం (హైదరాబాద్ - కడపలు మాత్రమే); 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి; 7.00 తె. వా; 7.15 సంగీతోత్సవం (మ. రిలే.); 8.30 వార్తావాహిని; 8.45 మీరు కోరిన పాటలు; 9.00 అం. వా; 9.15 మీరు కోరిన పాటలు; 9.30 సంగీతోత్సవం (మ. రిలే); 11.30 అం. వా. 11.35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

కడప

333 3 మీ. (900 కిలో సై.)
సా॥ 5.55 నుండి రాత్రి 11.35 వరకు
శనివారములు మాత్రము

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)
సా॥5.55 నుండి రాత్రి 11.35 వరకు

హైదరాబాద్ (బి)

283 మీ. (1060 కిలో సై.)

ఉదయం: 6 30 వందేమాతరం; 6.40 అం. వా; 6.45 సుగం సంగీత్. 7.00 వి. డి. జోగ - వయోలిన్; 7.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 బోటిఖాన్ - తబ్లా; 2.10 ఉ. వా; 2.20 బోటిఖాన్ - తబ్లా; 2.30 స్త్రీల కార్యక్రమం (హిందీ); 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి 8.00 ప్రసంగం (హిందీ); 8 15 రేడియో న్యూస్‌రీల్; 8.25 వాద్య సంగీత్; 8.45 హిం. వా. 9.00 చిత్రమంజరి; 9.15 ఉ. వా; 9 30 ఉర్దూలో కార్యక్రమము; 10.00 క్రిస్మస్ గీతాలు; 10.30 జనగణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.55 వందేమాతరం. మంగళధ్వని; 7.00 తె. వా; 7.15 సంగీతమంజరి; 7.30 అపూర్వ కృతులు; 8.00 హిం. వా; 8.15 అం. వా; 8.30 ప్రసారసమాప్తి.

(211.3 మీ 1420 కి. సై)

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్యసంగీతం; 1.30 అం వా; 1.40 వాద్యగోష్ఠి; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలో సై.)

[సా॥ 5.30 నుండి 6.05 వరకు
60.98 మీటర్లపై గూడా]

సాయంత్రం: 5.30 పాశ్చాత్యసంగీతం; 6.00 అం.వా; 6.05 ప్రాంతీయ తెలుగిగళ్; 6.15 కాంతిక్రమ వివరణ; 6.30 అవాయువు పన్ను, ఇటీవలి దట్టాలు - ప్రసంగం; 7.00 తె వా; 7.15 సంగీతోత్సవము (మద్రాస్ నగరంలో జరిగిన సంగీత కచేరీల నుండి కొన్ని పట్టాలు); 8.30 చిత్రగానం; 9.00 అం వా: 9.15 డిల్లి నుండి రిలే. 9.30 పాశ్చాత్య సంగీతము; 10.30 అం.వా; 10.35 వాతావరణ సూచన - జన గణ మన. సమాప్తి.

దక్షిణమండల రంజీ ట్రోఫీ

159 పరుగులకు మద్రాస్ ఆలౌట్

మొదటి ఇన్నింగ్స్‌లో

మద్రాసు, డిసెంబరు 22

నిన్న యిక్కడ మద్రాసు - మైసూర్ జట్లు మధ్య ప్రారంభమైన దక్షిణ మండల రంజీ క్రికెట్ ట్రోఫీ మొదటి ఇన్నింగ్స్‌లో టీ విరామ సమయానికి 139 పరుగులు చేసి మద్రాసు జట్టు ఆలౌట్ అయ్యింది. ఈ క్రికెట్ పోటీలుమూడు రోజులపాటు జరుగుతాయి.

టెన్నిస్ పోటీలలో రుమేనియా గెలుపు

గౌహతి, డిసెంబరు 22

నిన్న ఇక్కడ జరిగిన ఈస్టిండియా, ఆల్ అస్సాం హార్డు కోర్టు టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలలో పురుషుల సింగిల్స్ పోటీలో రుమేనియాకు చెందిన ఇలీఆస్సెన్ పోలెండ్ ఆటగాడు సొవిక్‌పై విజయం సాధించాడు.

స్కోరు వివరాలు 6.4, 2.6, 6.1.

ఎరగడ్డ మెంటల్ ఆస్పత్రి రోగుల మెమొరాండం

హైదరాబాద్, డిసెంబరు 21

ఎర్రగడ్డలోని ప్రభుత్వ మెంటల్ ఆస్పత్రి రోగులు నిన్న రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రిని కలుసుకొని, తమకిస్తున్న దాలీలాలి తిండి మందుల కొరత గురించి ఫిర్యాదు చేస్తూ మెమొరాండం సమర్పించారు.

ఆ మెమొరాండంలో ఇలా వుంది:

రోగులకు ప్రతిరోజూ రెండు పర్యాయాలు మాంసం, గ్రుడ్లు, పలాలు, టానిక్‌లు మొదలగునవి అధికారులు ఇస్తూవచ్చారు. అయితే కొంతకాలంలో మధ్యాహ్న భోజన సమయంలో ఒక పర్యాయం మాత్రమే మాంసం ఇస్తున్నారు, బియ్యం కూడా తగ్గించారు. రోగులు అర్థాకలికి గురి అవుతున్నారు.

మందులు సక్రమంగా సరఫరా చేయడం లేదు. విద్యుచ్ఛక్తి బోర్డులో న్యాయంపొదువు పేరుతో రిక్షియేషన్‌కు ఉద్దేశించిన రేడియో ఆపివేశారు. పేడిసీళ్ళ సరఫరా కూడా ఆపివేశారు.

తమ మెమొరాండాను అనుసరించి వారం రోజుల్లో తగు చర్యలు తీసుకోవిధే తమ ఇబ్బందులు గట్టెక్కించంతవరకు నిరాహారదీక్ష జరుపవలసిన పరిస్థితి రోగులకు ఏర్పడుతుంది అని హెచ్చరించారు.

ద. ఆస్ట్రేలియాచే 309 పరుగులు

ఎడిలైడ్, డిసెంబరు 21

దక్షిణ ఆస్ట్రేలియా జట్టుకు, వెస్టు ఇండీస్ క్రికెట్ టూరిస్టు జట్టుకు మధ్యజరుగుతున్న పోటీలో వెస్టిండీస్ జట్టుపై దక్షిణ ఆస్ట్రేలియా జట్టు 309 పరుగులు చేసింది.

ఏషియన్ లాన్ టెన్నిస్ పోటీలు

కలకత్తా, డిసెంబరు 22

ఇక్కడ జరుగుతున్న ఏషియన్ లాన్ టెన్నిస్ పోటీలలో నిన్న జరిగిన ఆటలో ఢిల్లీ జట్టుకు చెందిన జగ్‌సింగ్, కలకత్తా సౌత్ క్లబ్ ఆటగాడు జె. భాటెన్‌పై 6.0, 6.1, 6.2 స్కోరుతేడాతో గెలుపొందాడు.

పటేల్ క్లబ్ 3 వ రౌండ్ చేరిక

విజయవాడ, డిసెంబరు 22

ఇక్కడ జరుగుతున్న వైశ్రాయ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంటులో పటేల్ క్రికెట్ క్లబ్ మూడవ రౌండుకు చేరుకుంది. మున్సిపల్ స్టేడియంలో జరిగిన ఆటలో ట్రెండ్స్ యూనియన్ క్రికెట్ క్లబ్‌పై ఆరువికెట్ల తేడాతో పటేల్‌క్లబ్ విజయం సాధించింది.

రాజేంద్రనగర్ వ్యవసాయ క్షేత్ర కార్మిక సమ్మె

హైదరాబాద్, డిసెంబరు 21

1967 మే నుండి తమకు రావలసిన బకాయిలను చెల్లించాలని డిమాండ్‌చేస్తూ రాజేంద్ర నగర్‌లోని ప్రభుత్వ వ్యవసాయ క్షేత్ర కార్మికులు 180 మందికి పైగా నిన్నటి నుండి నిరవధిక నిరాహారదీక్ష జరుపుతున్నారని కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ యస్. ఎ దాలిరెడ్డి నేడొక ప్రకటనలో తెలిపారు.

1967 నుండి పురుషుల దినవేతనంలో గల వ్యత్యాసం 50 పైసలను, స్త్రీ కార్మికుల దినవేతనంలో గల వ్యత్యాసం 65 పైసలను చెల్లించవలసిందిగా ప్రాంతీయ లేబర్ కమీషనర్ ఉత్తర్వులు చేసినప్పటికీ, అధికారులు ఆ మొత్తాన్ని చెల్లించుటలో విఫలులైనారు అని దాలిరెడ్డి తెలిపారు.

కార్మికులు దాలాలాలం వేదియుండిన రడుపరి గత్యంతరంలేక వ్యవసాయ విశ్వవిద్యాలయ క్షేత్రకార్మిక యూనియన్ నాయకత్వాన ఈ నిరవధికసమ్మె నిర్ణయంచేసుకోవడి ది.

1967 మే నెలకు పూర్వం పురుష కార్మికుని దినవేతనం రు. 2.50. స్త్రీకార్మికురాలి దినవేతనం రు. 2.00 వున్నది. పునర్వ్యవస్థీకరించిన వేతనాల ప్రకారం పురుషుని రు. 3.00 స్త్రీకి రు. 2.65 పైసలు ఇవ్వాలి. బలవరిస్తే మిన్నపూర్ విధానాన్నిపోగొట్టుకో వలసి వస్తుంది. లేకపోతే రాష్ట్ర నాయకత్వంలో కొంత భాగాన్ని విడిచుకోవలసి వుంటుంది.

రాష్ట్ర నాయకత్వం మిద్నపూర్ స్థానాన్ని ఉపసంహరించు కోకపోయినప్పటికీ ఆ ప్రాంత నాయకత్వం ఐక్య సంఘటనలోనే ఉంటున్నామని సూచన ప్రాయంగా లిఖితపరిచారు. ఐక్య సంఘటన తన ఎన్నికల ప్రచారం ద్వారా ఐక్య సంఘటనను బలపర్చే వారికి మరింత విశ్వాసాన్ని కలిగిస్తున్నది కాంగ్రెస్ వర్గాలు బేజారెత్తి పోతున్నాయి.

గందరగోళం సృష్టించేందుకు యత్నాలు

అతుల్యఘోష్ ఏమి జరగకుండానే గందరగోళం సృష్టించేందుకు యత్నాలు కూడా సాగిస్తున్నట్లు తెలుస్తున్నది.

నక్సల్‌బరీవాదులు ఎన్నికలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారనే సాకుతో కేంద్ర రిజర్వు పోలీసులను ఎన్నికల సమయంలో రాష్ట్రంలో పెట్టాలని ప్రయత్నాలు సాగుతున్నాయి. ప్రతి చిన్నవిషయాన్ని గోరంతలు కొండంతలు చేస్తున్నారు. డిసెంబరు 9 న మిద్నపూర్‌లో హుమయూన్ కబీర్ ఒక సభలో మాట్లాడుతుండగా ఎవరో పేలుడు పదార్థాన్ని విసిరారు.

కబీర్‌కు చిన్నపాటి గాయం తగిలింది అతను తన ప్రసంగాన్ని పూర్తిచేసి కలకత్తా తిరిగి వచ్చి అక్కడ ఆస్పత్రిలో చేరాడు. ఆ తరువాత ఆయన మాట్లాడనేమాడడన్నారు. పోలీసు బి. జి. కాంగ్రెస్ నాయకులు ఆయన్ని దర్శించారు.

ఆసలు ఆ రోజున సభలో ఈ సంఘటన జరిగినప్పుడు ఇద్దరు విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. వారిద్దరూ కాంగ్రెసు విద్యార్థి సంఘానికి చెందినవారే. అయితే ఈ పని చేసింది విద్యార్థి ఫెడరేషన్ అంటూ ఆరోపిస్తూ ఆనందబజార్ పత్రిక రాసింది.

అరెస్టు చేసిన కాంగ్రెస్ విద్యార్థులను విడుదలచేసి, ఎస్.ఎఫ్ కు చెందిన 15 మంది అరెస్టు చేశారు.

ఈ సంఘటనను కబీర్ ఐక్యసంఘటన నెత్తినెరుద్దుటానికి యత్నించారు. ఈ కారణంతోనైనా కేంద్ర రిజర్వు పోలీసులను తెప్పించేందుకు ప్రయత్నించారు. అయితే ఐక్యసంఘటన దీన్ని తీవ్రంగా ప్రతిఘటించింది. పోలీసు లాంటుండగా స్వేచ్ఛగా ఎన్నికలు జరగటం అసాధ్యమని పేర్కొంది.

బీహారు లేఖ

బీహారుమధ్యంతర ఎన్నికలలో వివిధ పార్టీల ఎత్తుగడలు

పాట్నా, డిసెంబరు 20

మధ్యంతర ఎన్నికలకు సంబంధించి, వివిధ పార్టీలు రాజకీయపక్షాల మధ్య రాజకీయ విభజన (పోలరైజేషన్)సిద్ధాంత ప్రాతిపదికమీద బీహార్‌లో జరగటంలేదు. అందువల్ల బీహార్ పరిణామాలు కొంత గందరగోళంగా వున్నాయి.

యస్. యస్. పి., పి. యస్. పి., లోక్ తాంత్రిక్ కాంగ్రెస్ కలసి ఒక సంఘటనగా ఏర్పడ్డాయి. మొత్తం 388 శాసనసభ స్థానాల్లో 266 స్థానాలకు ఈ మూడు పార్టీలు తమ అభ్యర్థుల్ని ప్రకటించాయి.

బి. కె. డి. 100 మంది అభ్యర్థుల పేర్లు ప్రకటించింది. కమ్యూనిస్టుపార్టీ 112 స్థానాలకు, స్వతంత్రపార్టీ 15 స్థానాలకు తమ అభ్యర్థుల్ని పోటీ పెడుతున్నాయి.

కాంగ్రెస్ పార్టీలో టిక్కెట్ల వంపిణీ గురించి చెప్పనక్కరలేదు. అదొక పెద్ద రభసగా అయి కూర్చుంది. రాష్ట్ర అగ్రనాయకులకు, కేంద్ర నాయకులు సీట్లు లేవంటున్నారు. ఇంతవరకు 200 మంది అభ్యర్థుల్ని బరాదుచేశాడు:

బీహార్ ఎన్నికల రంగంలో మొత్తంమీద అన్ని పార్టీల మార్గమూ సుగమంగాలేదు. త్రికోణ (యస్.యస్.పి, పి.యస్.పి, లోక్ తాంత్రిక్) సంఘటన ఎంచుకున్న మార్గం మరీ గతుకుల బాటగా వుంది. ఈసంఘటనలో కమ్యూనిస్టుపార్టీని చేర్చుకోవాలా లేదా అనే విషయం ఈ మూడుపార్టీలమధ్య ప్రధాన వివాదంగా మిగిలివుంది. కమ్యూనిస్టుపార్టీని ఐక్యసంఘటనలోకి చేర్చుకోవాలని యస్. యస్. పి, లోని బలమైన వర్గం పట్టుబడుతుండగా, నాయకత్వంలోని కొందరు వ్యతిరేకిస్తున్నారు.

చివరకు సీట్లు సర్దుబాటు చేసుకోవాలని రాజీగా కమ్యూనిస్టుపార్టీకి ఒక ప్రతిపాదన పంపారు. ఇందుకు కమ్యూనిస్టుపార్టీ కొన్ని షరతులు పెట్టింది. ఐక్యసంఘటనలోపిపార్టీ అన్నిటికి ఆమోదయోగ్యమయిన కనీస కార్యక్రమం వుండాలని. కాంగ్రెస్‌తో కాని, జనసంఘ్, జనతా పార్టీల వంటి మితవాద అభివృద్ధి నిరోధక పార్టీలతో సంబంధాలు పెట్టుకోబోమని ఐక్యసంఘటనలోని వివిధ పార్టీలు స్పష్టంగా ప్రకటించాలని కమ్యూనిస్టు పార్టీ కోరింది.

ఇది త్రికోణ ఐక్య సంఘటనకు మింగలేని పచ్చి వెలక్కాయ అయింది. ఒకవేళ మధ్యంతర ఎన్నికల్లో ఐక్య సంఘటనకు పూర్తి మెజారిటీ రాకపోతే, అధికారం చేజిక్కించుకోవటం కోసం మితవాద పార్టీలతో చేతులు కలపాలనే బాధకు ఈ ఐక్యసంఘటనలో వున్నారు.

కాని ఎస్.ఎస్.పి. మార్గం యింకారాజీ ప్రయత్నాలు మానుకోలేదు రాజీప్రయత్నాలు యింకా కొనసాగిస్తామని, రాష్ట్ర యస్. యస్. పి, అధ్యక్షులు శ్రీ కర్పూరీ ఠాకూర్ డిశంబరు 13 న లేదీన అన్నారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీలతో సీట్ల సర్దుబాటుకు యస్. యస్. పి. తుదికంటా ప్రయత్నం చేస్తుందని, తమ ఐక్యసంఘటనలోని మిగిలిన భాగస్వాములకు స్పష్టంగా మొదటే చెప్పామని అన్నారు.

ఐక్యసంఘటనలోని పార్టీల మధ్య ఇంకా యితర విషయాల గురించి కూడా తగాదా లున్నాయి. ఐక్యసంఘటనకు ఏకైక ఎన్నికల ప్రణాళిక వుండాలని, అభ్యర్థుల నియామకానికి సమిష్టి కమిటీ ఉండాలని మొదట అనుకున్నారు. ఈ వరతును యస్. యస్. పి. బాహాటంగానే ధిక్కరించింది. పి. యస్. పి: లోక్‌తాంత్రిక్‌దళ్ కంటే ఎక్కువ సీట్లు కావాలని కోరుతున్నది. రద్దయిన శాసనసభలో యస్. యస్. పి. కి 60 సీట్లువరకు వున్నాయి. ఈ సంఖ్య పి. యస్. పి. లోక్‌తాంత్రిక్‌దళ్ పార్టీల రెండింటికీ గల మొత్తం స్థానాల కంటే అధికం. ఈసారి అన్ని సీట్లు యస్. యస్. పి కి రావటం ఆ రెండు పార్టీలకు యిష్టంలేదు. 40 సీట్లు కంటే యస్. యస్. పి. కి హెచ్చు రాకూడదని ఆ రెండు పార్టీల వాంఛ.

కమ్యూనిస్టు పార్టీతో రాజీ సంప్రదింపులు విఫలం గావటంతో యిప్పుడు యస్. యస్. పి. తో అంతర్గత పైరుధ్యాలు తీవ్రమయినాయి. కమ్యూనిస్టు పార్టీకి యిచ్చిన మాట నిలబెట్టుకోవాలని భోలా ప్రసాద్‌సింగ్ నాయకత్వాన ఒక బలమైన వర్గం నాయకత్వం మీద వత్తిడి మొదలు పెట్టింది. అవసరమయితే పి. యస్. పి, లోక్ తాంత్రిక్ దళ్‌లను వదులుకున్నా పర్వాలేదని వారంటున్నారు. పి. యస్. పి. లోక్ తాంత్రిక్ దళ్‌లతో ఎన్నికల ఒప్పందం చేసుకోవటానికి పార్టీ నాయకత్వానికి జనరల్ కౌన్సిల్ అధికారం యివ్వలేదని వారు విమర్శించుతున్నారు.

ఇలా వుండగా కమ్యూనిస్టు, మార్క్సిస్టు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు విషయమై పూర్తి ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం కమ్యూనిస్టుపార్టీ 290 స్థానాలకు, మార్క్సిస్టుపార్టీ 31 స్థానాలకు పోటీచేస్తాయి.

ఎన్నికల్లో కాంగ్రెస్ అదృష్టం రాష్ట్ర కాంగ్రెస్ అగ్రనాయకుల వైఖరిమీద ఆధారపడి వుంటుంది. అగ్రనాయకులకు సీట్లు యివ్వకపోవటంవల్ల ఎన్నికల నిధి వసూలుకు తీవ్ర అంతరాయం ఏర్పడవచ్చునని అనుకుంటున్నారు. మిగిలిన సీట్లలో కాంగ్రెస్ అభ్యర్థుల బరాదు పని సులభం కాదని అనుకుంటున్నారు. మధ్యంతర ఎన్నికలు కాగానే కులప్రాతిపదికమీద ఈ నాయకుల వెనుక చాలామంది కాంగ్రెస్‌వాదు లనబడేవారు పార్టీని వదిలి పోయినా ఆశ్చర్యంలేదు.

శ్రీ అన్వారికి సీటు యివ్వకపోవటం వల్ల కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి విరసన తెలుపుతూ వందలాది టెలిగ్రామ్‌లు వెళ్తున్నాయి.

బెంగాల్ లేఖ

రాష్ట్ర పి.ఎస్.పి - కాంగ్రెస్‌ల నీచ విధానాలు

కలకత్తా, డిసెంబరు 20

పశ్చిమబెంగాల్‌లో పి. ఎస్. పి. నాయకత్వం ఐక్యసంఘటనను విచ్ఛిన్నం చేయాలని విశ్వప్రయత్నాలు చెయ్యడంతో పి. ఎస్. పి. సంక్షోభంలోపడింది. ఐక్య సంఘటనలో కలసిఉండాలనే వర్గం రాష్ట్ర పి. ఎస్. పి. నుండి విడిపోవటం తప్పని సరిగా జరిగేటట్టు కన్పిస్తోంది. అయితే ఈ స్థితిలో కేంద్ర నాయకత్వం కలుగజేసుకొని తాత్కాలికంగా సంక్షోభాన్ని తప్పించింది.

అయితే మిద్నపూర్ జిల్లా ముగ్గేరియాలో పి. ఎస్.పి. అభ్యర్థిని నిలబెట్టాలని పి.ఎస్ పి. రాష్ట్ర నాయకత్వం నిర్ణయించడంతో సంక్షోభం తిరిగి ఏర్పడుతున్నది. 1967 సార్వత్రిక ఎన్నికలలో మిద్నపూర్ జిల్లాలో 7 శాసనసభ స్థానాలకు వాటిగింటిలో పి ఎస్. పి. గెలిచింది. ఆ నాలుగు స్థానాలకే తిరిగి అభ్యర్థులను నిలబెట్టాలని జిల్లా స్థాయిలో ఐక్యసంఘటనలో ఒప్పందం కుదిరింది. రాష్ట్ర, కేంద్ర నాయకత్వాలు ఇందుకు అంగీకరించాయని జిల్లా పి. ఎస్. పి. తెలియ పర్చింది.

అయితే ఇప్పుడు రాష్ట్ర నాయకత్వం ఆ అభిప్రాయాన్ని మార్చుకుని ముగ్గేరియాలో కూడా పి. ఎస్. పి. అభ్యర్థిని నిలబెడతామని నిర్ణయించటమేగాక, కేంద్ర నాయకత్వం తన నిర్ణయాన్ని ప్రకటించకుండా ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు జాబితాను ప్రకటించవద్దని ఆదేశం ఇచ్చినప్పటికీ రాష్ట్ర నాయకత్వం జాబితాను ప్రకటిస్తూ అందులో ముగ్గేరియాలో నిలబెట్టబడ్డిన అభ్యర్థి పేరును కూడా చేర్చారు.

ఇది ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్య అని జిల్లా స్థాయి నాయకత్వం కేంద్ర నాయకత్వానికి ఫిర్యాదు చేసింది.

రాష్ట్ర నాయకత్వపు చర్యను కాంగ్రెసు ప్రభుత్వ అతుల్యఘోష్ చూపినది ఎర కారణమని విశ్వసనీయంగా తెలుస్తున్నది అమెరికా తొత్తులు, కమ్యూనిస్టు వ్యతిరేకులు అయిన పి.ఎస్.పి.లో ఒక మూర ఇందుకు కారణం. బెంగాల్‌లో ఐక్య సంఘటనకు మెజారిటీ రాకపోతే పి.ఎస్.పి, లోక్‌దళ్, తదితరాలతో కాంగ్రెస్ మంత్రివర్గాన్ని స్థాపించినపుడు మంత్రివర్గంలో పి ఎస్. పి. కి అనుకూలంగా ఉండేట్టు చూస్తానని అతుల్యఘోష్ గారం పేశారు. ఇప్పుడు పి.ఎస్.పి. కేంద్ర నాయకత్వం ఇరుకున పడింది. రాష్ట్ర నాయకత్వాన్ని బలవరిస్తే మిన్నపూర్ విధానాన్నిపోగొట్టుకోవలసి వస్తుంది.

8 మాసాల్లో రు. 50 కోట్ల ఇంజనీరింగ్ సరకుల ఎగుమతి

న్యూఢిల్లీ, డిసెంబరు 21

ఈ యేడాది ఏప్రిల్, సెప్టెంబరు మధ్య కాలంలో రు. 50.50 కోట్లు ఇంజనీరింగు సరకుల ఎగుమతితో బయటకాల సరకులను 50 శాతం ఎగుమతిచేయడం జరిగింది.

అని యం. యస్. పైపులు ట్యూబులు, పిట్టింగులు, విద్యుత్ తీగలు, కేబుళ్ళు, అల్యూమినియం దిమ్మలు రైల్వే కోచీలు, వాగన్లు, విడిభాగాలు, ఆటో, ఆటో విడిభాగాలు, బైసికిళ్ళు, విడిభాగాలు.

ఇంజనీరింగు సరకుల ఎగుమతిలో ప్రస్తుతం నాల్గవ స్థానాన్ని ఆక్రమించుకొన్న రైల్వే కోచీలు, వాగన్ల ఎగుమతి దక్షిణ ప్రజాతాంత్రానికి ప్రథమ స్థానాన్ని అందుకోవచ్చునని భావిస్తున్నారు.

తక్కుర్తవణాళికా కాలంలో ఇంజనీరింగు ఎగుమతులలో 40 శాతానికిపైగా సోవియట్ యూనియన్‌కు ఎగుమతి అవుతాయి.

పత్రికా స్వాతంత్ర్యం హరించే శాసనం విచారకరం

శ్రీ మణ్కేకర్ హెచ్చరిక

బెంగుళూరు, డిసెంబర్ 21

పత్రికలలో పనిచేస్తున్న ప్రూఫ్‌లు అరాచేసేందుకు ప్రభుత్వం తలపెట్టిన శాసనం లోని లక్ష్యాలుబట్టి అఖిలభారత వార్తా పత్రికల మహాసభకు పూర్తిగా సానుభూతివుందని అ మహాసభ అధ్యక్షులు శ్రీ డి అర్. మంకేకర్ నేడిక్కడ ప్రకటించారు.

అఖిలభారత వార్తా పత్రికల 20 వ మహాసభలో ప్రసంగిస్తూ ఆయన పత్రికా స్వాతంత్ర్యాన్ని ఏమాత్రం హరించినా యీ శాసనం విచారకరమని స్పష్టం చేశారు.

అయితే మనదేశంలోని మామూలు పట్టాల క్రింద మతవిద్వేషాలను శిక్షించడం కష్టం అని అన్నారు.

వరంగల్‌లో చోరీలు

వరంగల్, డిసెంబరు 21

వరంగల్ పట్టణంలోని కాజీపేట ప్రాంతంలో డిసెంబరు 18 న దొంగతనం జరిగింది. ఓల్గదాస్ కాంతయ్యకు చెందిన 7 తులాల బంగారపు ఆభరణాలు, దాదాపు 3 వందల రూపాయల రొక్కం అపహరించబడింది. వడ్డెపల్లి రాజయ్య ఇంట్లో ఒక బంగారు కడియం, దాదాపు రెండువందల రూపాయల రొక్కంపోయింది. మరి కొన్ని ఇళ్ళలోగూడా దొంగలు ప్రవేశించారు. అయితే గృహస్థులు మేల్కొనివున్నందున దొంగలకు అపకారించే అవకాశం దొరకలేదు.

దొంగలు వరంగల్ పట్టణానికి చెందిన వారేనని ప్రజలు భావిస్తున్నారు. ఇంతవరకు పోలీసులు ఎటువంటివర్యతీసుకోలేదు. రాత్రి పూట ప్రజలు చాలాభయాందోళనలోనివసిస్తున్నారు. పట్టణంలో దొంగతనాలు, ఇతర సంఘవ్యతిరేక చర్యలనిరోధానికి పోలీసు అధికారులు అవసరమైన బందోబస్తుచేయలేదు. అటువంటి అవసరమైన చర్యలను ఉన్నతాధికారులు గైకొంటారన్న ఆశాభావాన్ని ప్రజలు కలిగివున్నారు. (వి.వి)

తెలంగాణా రక్షణ సదస్సు

వరంగల్, డిసెంబరు 21

తెలంగాణా హక్కుల రక్షణ సదస్సు కమిటీ ఏర్పడి డిసెంబరు 17 న సమావేశమైంది. మూడు ఉప సంఘాలను ఏర్పరచింది. (1) తెలంగాణా నిర్మాణ కార్యక్రమాల కమిటీ. (2) ప్రచార కమిటీ. (3) సమాచార సేకరణ కమిటీ.

తెలంగాణా సదస్సు 4069 ఫిబ్రవరి 2 వ తేదీన వరంగల్‌లో జరుగుతుంది. దీనిని సకల విధాలా జయప్రదంచేయాలని కమిటీ తీర్మానించింది.

అమెరికాతో మైత్రికి చైనా ప్రయత్నాలు

మాస్కో, డిసెంబరు 14

రాయబారుల స్థాయిలో వార్సాలో 1969 సంవత్సరం ఫిబ్రవరి 20 వ తేదీన 135 వ సమావేశం జరుపుకుందామని పెకింగ్ ప్రభుత్వం వాషింగ్టన్ ప్రభుత్వానికి ఇటీవల చేసిన ప్రతిపాదనపై అమెరికాలో ఎక్కువ వ్యాఖ్యానాలు చేయబడుతున్నాయి. ఇదివరలో జరిగిన యిలాంటి సమావేశాలపై రానన్ని వ్యాఖ్యానాలిప్పుడిదిపైచెస్తున్నాయి. అమెరికన్ పత్రికలకొచ్చే వార్తలప్రకారం అమెరికాలోని పాలక వర్గాలు, చైనా వ్యవహారాల నిపుణులు కూడా పెకింగ్‌చేసిన యీ ప్రతిపాదనకు ఎంతో ప్రాముఖ్యత నిస్తున్నారు. ఈ అభిప్రాయాన్ని బలపరుస్తూ చాలామంది వాదిస్తున్నారు. సోవియట్ యూనియన్‌తో తనకుగల సంబంధాలను ఉద్రిక్తతపడుతూ చైనా తనకు అమెరికాలో గల సంబంధాలలోని ఉద్రిక్తతను సడలింపజేసుకోవాలని ప్రయత్నిస్తోందని "వాషింగ్టన్ పోస్టు" పత్రిక వ్రాసింది.

చైనా చేసిన ప్రస్తుత ప్రతిపాదనలోని అసాధారణ లక్షణాన్ని గురించి కూడా అనేకతికలు పేర్కొంటున్నాయి. శాంతియుత సహజీవన సూత్రాలపై ఒక ఒప్పందంకి చేసుకునేవిషయమై సంభాషణలుజరుపుకుందామని చైనా నాయకులు బహిరంగంగా అమెరికాకు ప్రతిపాదన చేయడం యిదే ప్రథమం. ఇలాంతవరకూ, అమెరికాలో తన సంబంధాలను అభివృద్ధి చేసుకోవడానికి సోవియట్ యూనియన్ ఏ దర్యా తీసుకున్నా కూడా పెకింగ్ ప్రభుత్వం దానిని "అమెరికన్ సామ్రాజ్యవాదంతోకలసి కుట్రచేయడం అని విమర్శించుతూ వుండేది. మావో మురా ప్రచారం, శాంతియుత సహజీవనాన్ని "కుట్రకు" "సామ్రాజ్యవాదానికి లొంగిపోవడానికి" మారుపేరు అని నిందిస్తూ వుండేది.

ఇప్పుడు పెకింగ్‌చేసిన ప్రతిపాదనలో అమెరికన్ పత్రికలమధ్య ప్రత్యేకలక్షణాన్ని కూడా గుర్తించాయి. ఇంతవరకూ చైనా నాయకులు, తైవాన్‌ను తను కిచ్చివేయాలని అమెరికాను తప్పనిసరిగా డిమాండు చేస్తూ వుండేవారు. అమెరికన్ వ్యాఖ్యాతల అభిప్రాయంలో ఇంతకుముందు రెండు దేశాల మధ్యనూ జరిగిన సంభాషణలు "ఎంతో ఉపయోగకరం"గా వున్నప్పటికీ, ఒక ఒప్పందం కుదరడానికి యీ డిమాండే నిరంతర అవరోధంగా వుండేది. అయితే ఈసారి చైనా ప్రకారిపబ్లిక్ విదేశాంగ మంత్రిత్వశాఖ చేసిన ప్రకటనలో తైవాన్‌ను తనకు తిరిగి అప్పగించాలనే ప్రస్తుతిలేదు. అప్పుడనుంచి అమెరికన్ వేసిన ఉపసంహరించు బలాలని మాత్రమేచెప్పబడింది. చియాంగ్ కై-షేక్‌కు అమెరికా చేసే సైనిక సహాయం ఆపివేయబడాలనే డిమాండ్ కూడా లేదు. తైవాన్‌లో అమెరికన్ సైనిక దళాలు ఎక్కువగా లేనందువల్ల యీ కొత్తసూత్రం భవిష్యత్ సంభాషణలకు ఒక ప్రాతిపదికగా ఉపయోగపడవచ్చునని "వాల్‌స్ట్రీట్ జర్నల్" వ్రాసింది.

"సాంస్కృతిక విప్లవం" మూలంగా చితికిపోయిన ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించుకోడానికి చైనా తన విదేశ వాణిజ్యాన్ని విస్తృతపర్చుకోవాలనీ, వార్సాలో జరగబోయే సంభాషణలలో అమెరికా యీ ఆర్